# విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

**98665 32777**

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం


**పంచాంగం - 08 ఫిబ్రవరి 2026 - ఆదివారం**

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
ఉత్తరాయణం - శిశిర ఋతువు
మాఘ మాసం - కృష్ణపక్షం
సూర్యోదయం - ఉ. 6:49
సూర్యాస్తమయం - సా. 6:11
తిథి - సప్తమి తె. 5:02ం వరకు
తరువాత అష్టమి
సంస్కృత వారం - భాను వాసరః
నక్షత్రం - స్వాతి తె. 4:57ం వరకు
తరువాత విశాఖ
యోగం - గండ రా. 12:06ం వరకు
కరణం - విష్టి మ. 3:57 వరకు, విష్టి మ. 3:57 వరకు
వర్జ్యం - ఉ. 8:40 నుండి ఉ. 10:26 వరకు
దుర్ముహూర్తం - సా. 4:40 నుండి సా. 5:25 వరకు
రాహుకాలం - సా. 4:45 నుండి సా. 6:11 వరకు
యమగండం - మ. 12:30 నుండి మ. 1:55 వరకు
గుళికాకాలం - మ. 3:20 నుండి సా. 4:45 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 5:13 నుండి ఉ. 6:01 వరకు
అమృత ఘడియలు - రా. 7:17 నుండి రా. 9:03 వరకు
అభిజిత్ ముహూర్తం - మ. 12:07 నుండి మ. 12:53 వరకు


సంపుటి: 3 సంచిక: 130 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ ఆదివారం, ఫిబ్రవరి 08 2026 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,


# మున్సిపల్ ఎన్నికల్లో విజయం మాదే...

- మరో మూడేళ్లు అధికారంలో ఉండేది మేమే
- అభివృద్ధి చేస్తున్నాం..ఇంకా చేసి చూపిస్తాం
- వికారాబాద్, పరిగి, తాండూర్‌లకు గోదావరి నీళ్లు పారిస్తాం
- కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలేశ్వరంగా మారింది
- బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొట్టండి
- వికారాబాద్ జిల్లా పర్యటనలో సిఎం రేవంత్ పిలుపు



**హైదరాబాద్,ఫిబ్రవరి 7 :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచేది మళ్లీ కాంగ్రెస్ పార్టీయేనని సిఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మీరిచ్చిన అధికారంతో అభివృద్ధి పనులు చేస్తున్నామని అంటూ..వికారాబాద్, తండూర్, పరిగి ప్రాంతాలకు గోదావరి జలాలను తరలిస్తామని అన్నారు. ఇందుకు మంత్రి శ్రీధర్ బాబే సాక్ష్యం అంటూ హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా నారాయణపూర్‌లో నిర్వహించిన ప్రజాపాలన–ప్రగతిబాట బహిరంగ సభ పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంజూరైన ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును కేసీఆర్ తన స్వార్థం కోసం అటకెక్కించారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లాకు 3 టీఎంసీల గోదావరి జలాలను అందిస్తే లక్షలాది ఎకరాలు సాగులోకి వచ్చేవేనని, కానీ కేసీఆర్ నిర్లక్ష్యం వల్ల జిల్లా రైతాంగం బలైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ లక్ష కోట్లు వెచ్చించి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం మూడు ఏళ్లలోనే 'కూలేశ్వరం'గా మారిందని, ఆ ప్రాజెక్టు నిధులతో ఆయన కుటుంబ సభ్యులు ఫామ్ హౌసులు కట్టుకుని వ్యాపారాలు చేసుకున్నారని ఆరోపించారు. తాండూరు, పరిగి , వికారాబాద్ ప్రాంతాలను గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.స్వయం సహాయక సంఘాల మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి చెక్కుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా మిగతా2లో...



క్వాంటమ్ కంప్యూటింగ్‌కు

# కేంద్ర సహకారం

**టెక్నాలజీ అభివృద్ధిలో కీలకం కానుందన్న కేంద్రమంత్రి**

**అమరావతి,ఫిబ్రవరి 7 :** నేషనల్ క్వాంటమ్ మిషన్‌ను కేంద్రం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్రసింగ్ తెలిపారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీకి సీఎం చంద్రబాబుతో కలిసి మిగతా2లో...

# మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు

**కౌలాలంపూర్‌లో ప్రధాని మోడీ ప్రకటన**


**ఘనంగా స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు**




**కౌలాలంపూర్,ఫిబ్రవరి 7 :** మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు చేయనున్నట్టు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. రెండ్రోజుల మలేసియా పర్యటన నిమత్తం శనివారంనాడు కౌలాలంపూర్ చేరుకున్న ఆయనకు మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం సాదర స్వాగతం పలికారు. భారతీయ సంప్రదాయ మిగతా2లో...

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

**బస్తర్ జిల్లాలో లొంగిపోయిన 51మంది మావోలు**



**రాయపూర్,7 :** మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ జిల్లా బస్తర్ డివిజన్‌లో 51 మంది మావోయిస్టులు లొంగిపోయారు. మిగతా2లో...

అణు ఒప్పందం కుదుర్చుకోవాల్సిందే..

# ఇరాన్‌పై ట్రంప్ ఒత్తిడి



**న్యూఢిల్లీ, 7 :** తమ దేశంతో అణు ఒప్పం దాన్ని కుదుర్చుకోవాల్సిందిగా ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి మిగతా2లో...

# విద్యతో పాటు సంస్కారం కూడా నేర్పండి

- పిల్లలను తీర్చిదిద్దే బాధ్యత విద్యాలయాలదే
- మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు



**విశాఖపట్నం,ఫిబ్రవరి 7 :** విద్యాసంస్థల్లో పిల్లలకు విద్యతో పాటు సంస్కా రాన్ని కూడా నేర్పించాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. పిల్లలను సంస్కారవంతులుగా తీర్చిదిద్దే బాధ్యత విద్యాల యాలపై ఉందన్నారు. చదువు అంటే కేవలం ఉద్యోగం సంపాదించడమే కాదని, సమాజానికి ఉపయోగపడే మంచి వ్యక్తులుగా విద్యార్థులు ఎదగాలని సూచించారు. అభివృద్ధి అంటే భవనాలు కట్టడం మాత్రమే కాదని, ప్రకృతిని కాపాడుకునే బాధ్యత కూడా అందరిపై ఉందన్నారు. పెందుర్తిలోని బాలాజీ హై ఫీల్డ్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మిగతా2లో...

పోచారం కాంగ్రెస్‌లోకి

# ఎందుకెళ్లారు..?

- ప్రజలంతా ఆయనను నిలదీయాల్సిందే
- గతంలో తిట్టిన కాంగ్రెస్ పంచన చేరిన పోచారం
- అమలుకాని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్
- బాన్సువాడ కార్నర్ మీటింగ్‌లో కెటిఆర్ విమర్శలు



2లో



మున్సిపాలిటీలన్నీ

# మా ఖాతాలోకే...

**అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్‌కే ప్రజల మద్దతు**

**విపక్షాలు అభివృద్ధికి అడ్డం పడుతున్నాయి**

**మంత్రి పొన్నంతో కలసి మీడియా సమావేశంలో తుమ్మల**

**సిద్దిపేట,ఫిబ్రవరి 7 :**పంచాయితీ ఎన్నికల తరహాలోనే మున్సిపల్ ఎన్నికల్లోనూ విజయం సాధిస్తామని, మెజార్టీ సీట్లను కాంగరెస్ గెలుచుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండు సంవత్సరాలుగా అసాధ్యమని భావించిన ఎన్నో సమస్యలను తమ ప్రభుత్వం పరిష్కరించిందని స్పష్టం చేశారు. కేవలం అసూయతోనే ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని, ప్రజలు వారిని ఎప్పుడో తిరస్కరించారని ఆయన ఎద్దేవా చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ వేదికగా జరిగిన మీడియా సమావేశంలోతుమ్మల నాగేశ్వర్ రావు ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పాల్గొన్న ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక నిర్ణయాలను మంత్రి తుమ్మల గుర్తు చేశారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా మిగతా2లో...

# హైదరాబాద్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో భారీ అగ్నిప్రమాదం

- దట్టంగా అలముకున్న పొగతో ఉక్కిరిబిక్కిరి
- మంటలను ఆర్పిన ఐదు ఫైర్ ఇంజన్లు




**హైదరాబాద్,ఫిబ్రవరి 7 :** హైదరాబాద్ నగరంలోని నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో దట్టమైన పొగ అలుము కుంది. సమాచారం అందుకున్న వెంటనే అగ్ని మాపక శాఖ అధికారులు ఘటనాస్థలికి చేరుకుని, ఐదు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపుచేసారు. అయితే అత్యంత మిగతా2లో...

# ఎన్నాళ్లు కేంద్రాన్ని తిడుతూ పాలిస్తారు

- కెసిఆర్‌పై చర్యలు తీసుకుంటే అడ్డుకున్నదెవరు
- రేవంత్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి



**హైదరాబాద్,ఫిబ్రవరి 7 :** మాజీ సీఎం కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటామంటే.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎవరు అడ్డుకున్నారో చెప్పాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చర్యలు తీసుకోవాల్సింది సీఎం కాదా అని ప్రశ్నించారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రికి చేతగాక.. బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ తమ కు అవసరం అని చెప్పుకోవాలి మిగతా2లో...

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# మున్సిపల్ ఎన్నికల్లో విజయం మాదే...

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను, తప్పులను సరిదిద్దుకుంటూ తమ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి కోసం ముందుకు వెళుతోందని ఆయన స్పష్టం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్, కేంద్రంలో పన్నెండేళ్లుగా ఉన్న మోదీ రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించిన ఆయన, బీజేపీ , బీఆర్ఎస్ పార్టీల మధ్య 'చీకటి ఒప్పందాలు' ఉన్నాయని సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ కార్యకర్తలు తమ బీ-ఫామ్‌లను బీఆర్ఎస్ ఆఫీసుల నుండి తెచ్చుకుంటున్నారని ఎద్దేవా చేస్తూ, గల్లీలో పనిచేసే నాయకుడిని చూసి కాకుండా ఢిల్లీలో ఉండే పెళ్లి పెద్దను చూసి ఓట్లు వేయడం ఏమిటని ప్రజలను ప్రశ్నించారు. జిల్లా అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి పలు కీలక ప్రకటనలు చేశారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ భూసేకరణను త్వరలోనే పూర్తి చేసి, ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. మక్తల్, నారాయణపేట , కొడంగల్ నియోజకవర్గాలకు కృష్ణా జలాలను తరలించి 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ రోడ్డు పూర్తి కాకపోవడం వల్ల జరిగిన ప్రాణనష్టానికి కేసీఆర్, సబితా ఇంద్రారెడ్డిలే బాధ్యులని విమర్శించిన రేవంత్ రెడ్డి, ప్రస్తుతం కోర్టు కేసులను పరిష్కరించి ఆ రోడ్డు పనులను వేగవంతం చేశామని వెల్లడించారు. భవిష్యత్తులో రీజనల్ రింగ్ రోడ్డు , రేడియల్ రోడ్లు రాబోతున్నాయని, వికారాబాద్ త్వరలోనే ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ చరిత్రను తాను చెరిపేయాలని చూస్తున్నానని కేటీఆర్, హరీష్ రావు చేస్తున్న విమర్శలకు ముఖ్యమంత్రి ఘాటుగా స్పందించారు. కేసీఆర్ దొంగ పాస్‌పోర్టుల చరిత్ర, దొంగ నోట్ల వ్యవహారం , దళితుడిని సీఎం చేస్తానన్న దొంగ హామీల చరిత్ర తెలంగాణ ఉన్నంత కాలం చెరిగిపోదని, ఆ 'పాపాల భైరవుడి' చరిత్ర ప్రజలకు గుర్తుండేలా చేసే బాధ్యత తనదని ఆయన వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ లాంటి చిల్లర పనులకు నోటీసులు ఇవ్వక ఏం చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికే 70 వేల ఉద్యోగాల భర్తీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ వంటి హామీలను అమలు చేశామని గుర్తు చేస్తూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో విషం చిమ్మే పాములకు మళ్ళీ పాలు పోయకుండా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

# పోచారం కాంగ్రెస్‌లోకి ఎందుకెళ్లారు

**కామారెడ్డి,ఫిబ్రవరి 7** :కాంగ్రెస్ పార్టీలోకి పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎందుకు పోయారో బాన్సువాడ ప్రజలకు సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో స్వర్ణయుగం నడిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పేదల కోసం కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. కానీ అడ్డగోలు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ముందుగా కొయ్యగుట్టలో అమర వీరుల స్తూపం వద్ద కేటీఆర్ నివాళులర్పించారు. కొయ్యగుట్ట నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి ఆయన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొన్నారు. కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ మాట్లాడుతూ .. పోచారం శ్రీనివాస్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని నమ్మి గెలిపిస్తే ఏం చేశాడని ప్రశ్నించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆయన తనయులు దోచుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి గతంలో అన్న విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. ఒక ఆంబోతు, రెండు దున్నపోతు లంటూ విమర్శించలేదా అని ప్రశ్నించారు. అయినప్పటికీ వెళ్లి రేవంత్ రెడ్డి పక్కకు చేరాడని విమర్శించారు. ఈ సందర్భంగా గతంలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని రేవంత్ రెడ్డి తిట్టిన తిట్లను ఫోన్‌లో పెట్టి ప్రజలకు వినిపించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బండ కట్టుకొని బాయిలో దుంకాలె అని మండిపడ్డారు. కాంగ్రెస్‌లోకి ఎందుకు వెళ్లారో పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే విషయాన్ని ఓటేసి గెలిపించిన పోచారం శ్రీనివాస్ రెడ్డిని గల్లా పట్టి అడగాలని సూచించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ సిగ్గు తీసిండని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని కేటీఆర్ అన్నారు. తామే బాన్సువాడను మున్సిపాలిటీ చేశామని గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బాన్సువాడ నియోజకవర్గంలో 10వేల కోట్లతో అభివృద్ధి జరిగిందని వివరించారు. భవనాలు, ఆస్పత్రి, కులసంఘాల భవనాలకు రూ.500 కోట్లు ఇచ్చామని తెలిపారు.42వేల మందికి ఆసరా పెన్షన్లు, 70 వేల మందికి రైతుబంధు, 14వేల మందికి రైతుబీమా ఇచ్చామని పేర్కొన్నారు. 15 వేల మందికి కల్యాణ లక్ష్మీ, 30 వేల మందికి కేసీఆర్ కిట్లు అందించామని చెప్పారు. ఆ నిధులు అన్నీ కేసీఆర్ ఇచ్చిండని.. పోచారం పీకిందేమీ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌లోకి వెళ్లాక ఒక్క రూపాయి కూడా పోచారం తీసుకురాలేదని విమర్శించారు. కాంగ్రెస్ నేతల మాటలు నమ్మొద్దని సూచించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డికి కేసీఆర్ ఏం అన్యాయం చేశాడని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వేసే ఎంగిలి మెతుకులకు పోచారం ఎగిరెగిరి పడ్డాడని విమర్శించారు. బాన్సువాడ ప్రజలు గులాబీ జెండా ఎగురాలని అనుకుంటున్నారని అన్నారు. పోచారం లాంటి దొంగలకు సద్దులు కట్టింది చాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. కాంగ్రెసోళ్లు బంగారం ఇచ్చేవాళ్లు కాదు.. మెడలో పుస్తెలతాడు ఎత్తుకెళ్లే బ్యాచ్ అని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు దండుపాళ్యం బ్యాచ్.. స్టువర్టుపురం దొంగలని ఎద్దేవా చేశారు. కొయ్యగుట్ట నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి ఆయన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చిందని.. వాటిలో ఒక్క హామీనైనా నెరవేర్చిందా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో తులం బంగారం లేదు.. స్కూటీలు లేవు.. ఆరు గ్యారెంటీలు లేవని విమర్శించారు. రైతుబంధు లేదు.. రైతు భరోసా లేదని అన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్ చెప్పిన నాలుగు వేల పెన్షన్ ఎవరికైనా వస్తుందా అని ప్రశ్నించారు. ఫ్రీ బస్సు పేరుతో రేవంత్ రెడ్డి మహిళలను మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మనిషి కాదు అని అన్నారు. మోదీ, రేవంత్ రెడ్డి ఇద్దరూ తోడు దొంగలని ఆరోపించారు. రేవంత్, ప్రధాని మోదీ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌నే గెలిపించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.రేవంత్ రెడ్డి ఏనాటికైనా బీజేపీ మనిషే, ఆయన కప్పుకున్న ముసుగు తొలగించి చూడాలని కేటీఆర్ ప్రజలను కోరారు. రేవంత్ ఏనాటికీ కాంగ్రెస్ మనిషి కాలేదని, ఆయన ముందు నుంచి బీజేపీ మనిషి అని, రేవంత్ ముమ్మాటికి బడే భాయ్ తమ్ముడు అని కేటీఆర్ అన్నారు.

# హైదరాబాద్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో భారీ అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

రద్దీగా ఉండే ఈ ఆప్రాంతంలో పక్కనే నీలోఫర్ ఆస్పత్రి కూడా ఉంది. ఆ ప్రాంతమంతా పొగలు కమ్ముకోవడంతో సహాయ చర్యలకు తీవ్ర అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. అగ్నిమాపక సిబ్బంది ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాంచారు. ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ఘటనపై పూర్తి వివరాలను దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదు. పోలీసులు ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ, ఎవరినీ ల్యాబ్ లోపలికి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.÷ూగా.. ఉదయం 10:00 గంటల ప్రాంతంలో మొదటి ఫ్లోర్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో మంటలు చెలరేగాయి. దీంతో ఆ ఫ్లోర్‌లోని కంప్యూటర్లు, ఫోరెన్సిక్ సంబంధిత కెమికల్స్‌తో సహా కీలకమైన పత్రాలు కాలి బూడిదయ్యాయి. ఈ ఘటనలో పలు ముఖ్యమైన కేసులకు సంబంధించిన ఫోరెన్సిక్ రిపోర్టులు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ మంటల్లో ఫోన్ ట్యాపింగ్‌కు కేసుకు సంబంధించిన హార్డ్ డిస్కులూ కాలిపోయినట్లు సమాచారం.నిమిషాల వ్యవధిలోనే మంటలు భవనంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో లోపల ఉన్న కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. అగ్నిప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా దట్టంగా నల్లటి పొగ అలుముకుంది. ప్రమాదాన్ని గమనించిన కార్యాలయ సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. అగ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ఐదు ఫైరిరజన్లతో మంటలనున అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కాగా, ప్రమాదం గురించి తెలియగానే నార్త్ జోన్ డీఐజీ శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి ల్యాబ్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ల్యాబ్‌లో కీలకమైన కేసులు, ఫోరెన్సిక్ ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్లు ఏవైనా దెబ్బతిన్నాయా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. కాగా, ఈ అగ్ని ప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఓటుకు నోటు కేసు సహా పలు కీలక కేసులకు సంబంధించిన డాక్యుమెంట్లు, ఎవిడెన్స్‌లు ఇక్కడే ఉండటంతో ఈ అగ్ని ప్రమాదం వెనుక కుట్ర కోణం ఉండొచ్చని అంటున్నారు.

# ఎన్నాళ్లు కేంద్రాన్ని తిడుతూ పాలిస్తారు

(మొదటి పేజీ తరువాయి)

కానీ.. కిషన్ రెడ్డి మీదనో, కేంద్ర ప్రభుత్వం మీదనో నిందలు వేయొద్దని హితవు పలికారు. కిషన్‌రెడ్డిని అడ్డుపెట్టి సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కువ రోజులు తప్పించుకోలేరన్నారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని ఏ ఒక్క రోజైనా రాహుల్‌గాంధీ.. రేవంత్ రెడ్డిని ఆదేశించారా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌పై చర్యలకు రాహుల్ గాంధీ అడ్డుపడకుంటే తక్షణమే చెప్పాలని డిమాండ్ చేశారు. మోదీని అడ్డుకోవడం కోసం సోనియా కుటుంబం, కేసీఆర్ కుటుంబం ఏకమయ్యాయని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. బీఆర్ఎస్, కాంగ్రెస్.. ఎవరు అధికారంలో ఉంటే వారు మజ్లిస్‌ను ప్రసన్నం చేసుకుంటున్నారని ఆరోపించారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తమను విమర్శించే ముందు సీఎం రేవంత్ ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. రేవంత్ తనను కల్వకుంట్ల కిషన్ రావు అని విమర్శించారని.. తానెలా కల్వకుంట్ల కిషన్ రావు అవుతాను? అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబాన్ని కాపాడాల్సిన అవసరం తనకు ఎందుకుంటుందని నిలదీశారు. పనికిరాని, పసలేని ఆరోపణలు చేయడం రేవంత్ రెడ్డికి బాగా అలవాటైందని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. రేవంత్ చెత్త విమర్శలకు తాను చాలాసార్లు కౌంటరిచ్చానని అన్నారు. మళ్లీ మళ్లీ ఆయన పిచ్చి ప్రేలాపనలు చేయొద్దని.. ఈ విషయాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కేంద్రంపై అనవసరంగా మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి నాడు ఇందిరాగాంధీని గెలిపిస్తే.. ఆ జిల్లా ప్రజలకు, తెలంగాణకు ఆమె ఏం చేశారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని కిషన్ రెడ్డి వివరించారు. తమ ఎంపీలకు మోదీ సమ ప్రాధాన్యం ఇస్తారని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత కేంద్రం తెలంగాణకు ఏం చేసిందో చెబుతామని తెలిపారు. ఈ ఎన్నికల ప్రచారానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ వచ్చే అంశంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉందని కిషన్ రెడ్డి తెలిపారు.

## ఈఎన్‌సిగా రమేశ్ బాబు నియామకం

**హైదరాబాద్,ఫిబ్రవరి 7** ఎట్టకేలకు తెలంగాణ ప్రభుత్వం నీటిపారుదల శాఖ ఈఎన్సీని నియమించింది. గత నెలలో పదవీ విరమణ పొందిన అంజద్ హుస్సేన్ స్థానంలో ఓలేటి వెంకట రమేశ్ బాబును నియమించింది. ఈ మేరకు నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చారు. ఇరిగేషన్ శాఖ ఈఎన్సీ నియమాకంపై ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వెంకట రమేశ్‌బాబుకు ఈఎన్‌సీగా అదనపు బాధ్యతలను అప్పగిస్తూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఆయన సూర్యాపేట, ఖమ్మం జిల్లాల చీఫ్ ఇంజినీర్ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఇరిగేషన్‌లో ఈఎన్సీ(జనరల్) స్థానం అత్యంత కీలకం. గతంలో ఈ శాఖను 19 టెరిటోరియల్స్‌గా విభజించగా మైనర్, మీడియం, మేజర్ ప్రాజెక్టులన్నీ ఒకే గొడుగు కిందికి తీసుకొచ్చి ఆయా చీఫ్ ఇంజి నీర్లకే బాధ్యతలను అప్పగించింది. అన్ని విభాగాలపై పూర్తిస్థాయి నిర్ణయాధికారాన్ని ఈఎన్సీకే కట్టబెట్టింది. ఇరిగేషన్ శాఖ, డ్యామ్ సేఫ్టీకి సంబంధించి రాష్ట్రస్థాయి కమిటీల్లోనూ ఈఎన్సీకే పూర్తి అధికారాలున్నాయి. ఇప్పటివరకు ఈఎన్సీగా పనిచేసిన అంజద్ హుస్సేన్ జనవరి 31న విరమణ పొందారు. సాధారణంగా కీలకమైన స్థానం ఖాళీ అవుతుంటే ముందుగానే తాత్కాలికంగానైనా ఇన్‌చార్జిని నియమించడం పరిపాటి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వారం రోజులైనా భర్తీ చేయకపోవడం ఇటీవల చర్చనీయాంశంగా మారింది. అయితే ఈఎన్సీ జనరల్ స్థానం భర్తీ కాకపోవడానికి ప్రధాన కారణం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ మధ్య పేచీనే కారణమనే చర్చ జోరుగా వినిపిస్తున్నది.

# క్వాంటమ్ కంప్యూటింగ్‌కు కేంద్ర సహకారం

(మొదటి పేజీ తరువాయి)

శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో జితేంద్రసింగ్ మాట్లాడారు.ఈ పునాది రాయి.. దేశ క్వాంటమ్ మిషన్‌కు మూలం కానుందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏపీ త్వరగా అందిపుచ్చుకుంటోంది. డీప్ సీ మిషన్‌కు త్వరగా అనుమతులు ఇచ్చాం. 2024 తర్వాత ప్రతి చోటా క్వాంటమ్ టెక్నాలజీ పదమే వినిపిస్తోంది. క్వాంటమ్ కంప్యూటింగ్ ద్వారా వైద్యరంగంలో పెను మార్పులు వస్తాయి. క్వాంటమ్ మిషన్ అన్ని రంగాల్లో కీలకం కానుంది. అందుకే నేషనల్ క్వాంటమ్ మిషన్‌కు రూ.6వేల కోట్లు కేటాయించాం అని కేంద్రమంత్రి వివరించారు. ఆవిష్కరణ సమయంలో అన్నీ చిన్నగానే కనిపిస్తాయి. కొన్నాళ్ల తర్వాత తెలుస్తుంది ఆ ఆవిష్కరణల విలువ ఏమిటో అని అన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్.. కమ్యూనికేషన్‌లోనూ కీలక మార్పులు తేనుందని కేంద్రమంత్రి తెలిపారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్రమంత్రులు నారా లోకేశ్, నారాయణ, కందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

వీరిపై రూ.1.61 కోట్ల రివార్డు ఉంది. వీరంతా బస్తర్ ఎస్పీ జితేందర్ యాదవ్ సమక్షంలో శనివారంనాడు లొంగిపోయారు. బస్తర్ జిల్లా ప్రధాన కార్యాలయమైన జగదల్‌పూర్‌లో బస్తర్ పాండుమ్ 2026 ఫెస్టివల్ ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర మంత్రి అమిత్‌షా రాయపూర్ వచ్చిన రోజునే ఇంత పెద్దసంఖ్యలో మావోయిస్టులు లొంగిపోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. జిజాపూర్ జిల్లాలో 20 మంది మహిళా క్యాడర్‌తో సహా 30 మంది మావోయిస్టులు లొంగిపోయారని, మరో 21 మంది సుక్మా జిల్లాలో లొంగిపోయారని ఎస్పీ సుందరరాజ్ తెలిపారు. వీరిలో 14 మంది మహిళా క్యాడర్ ఉన్నారని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టుల నుంచి కా÷-డ్గ÷క్స్ వైర్‌లు, జెలటిన్ స్టిక్‌లో స్వాధీనం చేసుకున్నామన్నారు. లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు 50 వేల తక్షణ ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పునరావాస చర్యలతో స్వచ్ఛందంగా వీరంతా లొంగిపోయినట్టు చెప్పారు. కాగా, తక్కిన మావోయిస్టు క్యాడర్ కూడా హింసను విడనాడి జనజీవన స్రవంతిలో కలవాలని, వారికి భద్రత, గౌరవంగా జీవించేందుకు అవసరమైన పునరావసం కల్పిస్తామని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ కోరారు.

# మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

నృత్యాలతో ప్రవాస భారతీయులు ఆహ్వానం పలికారు. అనంతరం కౌలాలంపూర్ లోని భారత సంతతి ప్రజలతో ఆత్మీయ సమ్మేళనంలో మోదీ పాల్గొన్నారు. భారత్ పదేళ్లలో వేగంగా సాధిస్తున్న ప్రగతిని ఈ సందర్భంగా మోదీ వివరిస్తూ, పదేళ్ల క్రితం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం ప్రస్తుతం మూడో స్థానానికి చేరిందన్నారు. ఇండియాలో చదువుకునే విద్యార్థులకు త్వరలోనే తిరువళ్లువర్ స్కాలర్‌షిప్‌లు ఇస్తామని చెప్పారు. యూకే, యూఏఈ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుందని, విశ్వాసం భారతదేశపు బలమైన కరెన్సీగా మారిందని పేర్కొన్నారు. ఇండియాను ఒక పెద్ద మార్కెట్‌గానే గతంలో చూసేవారని, ఇప్పుడు పెట్టుబడులు, వాణిజ్యానికి హబ్‌గా మారిందని మోదీ తెలిపారు. అభివృద్ధికి విశ్వసనీయమైన భాగస్వామిగా భారత్ నిలుస్తోందన్నారు. యూకే, యూఏఓ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, యూఎస్ఏ సహా అనేక దేశాలు ఇండియాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నాయని చెప్పారు. మలేసియాను ప్రపంచం లోనే అతిపెద్ద భారతీయ ప్రవాస జనాభాను కలిగిన రెండో దేశంగా మోదీ పేర్కొన్నారు. భారత్-మలేసియా ప్రజల హృదయాలను కలుపుతూ, రెండు దేశాల మధ్య వారధిగా ప్రవాస భారతీయులు నిలుస్తున్నారని ప్రశంసించారు. ఆహారపు అలవాట్లు, భాషా పరంగా ఎన్నో ఇరుదేశాల ప్రజల మధ్య ఎన్నో సామీప్యాలు ఉన్నాయని అన్నారు. భారతీయ సంగీతం, చలనచిత్రాలకు మలేసియాలో ఎంతో ఆదరణ ఉన్నట్టు విన్నానని, ప్రధాని అన్వర్ ఇబ్రహీం కూడా బాగా పాడతారనే విషయం ఇక్కడి వారందరికీ తెలిసిందేనని అన్నారు. భారత్‌కు తిరిగి వచ్చిన చాలామందికి ఈ విషయం తెలియదని, తాను గత పర్యటనలో ఆశ్చర్యానికి గురయ్యానని చెప్పారు. ఇండియాలోని పాపులర్ హిందీ గీతాలను అన్వర్ ఇబ్రహీం ఆలపిస్తున్న వీడియోలు వైరల్ అయ్యాయని, లెజెండ్రీ ఎంజీఆర్ తమిళ పాటలను ఆయన బాగా ఇష్టపడతారని అన్నారు. దీనికి ముందు, భారత్‌కు చెందిన 800 మందికి పైగా నృత్యకారులు ప్రధానికి విమానాశ్రయం వద్ద స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ నుంచి మోదీ, అన్వర్ ఇబ్రహీం కలిసి ఒకే కారులో ప్రయాణించారు. భారత సంతతి ఆత్మీయ సమ్మేళనం వద్ద 'భారత్ మాతా కీ జై', 'మోదీ, మోదీ' అనే నినాదాలతో ఆయనకు సాదర స్వాగతం లభించింది.

# అణు ఒప్పందం కుదుర్చుకోవాల్సిందే.. ఇరాన్‌పై ట్రంప్ ఒత్తిడి

(మొదటి పేజీ తరువాయి)

ఒత్తిడి చేశారు. అలా చేయకపోతే పర్యవసనాలు ఏమిటో ఇరాన్‌కు తెలుసునని పరోక్షంగా సైనిక చర్యను ఉద్దేశించి ట్రంప్ వ్యాఖ్యానించారు.ఒప్పందం కోసం మస్కట్‌లో ఇరాన్, అమెరికా చర్చలు జరుపుతున్న నేపథ్యంలో ట్రంప్ నుంచి ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. ఓ భారీ నౌక ఇరాన్ వైపు కదులుతోందని శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ట్రంప్ చెప్పారు. ప్రస్తుత చర్చలు సానుకూలంగానే ఉన్నట్లు ఆయన తెలిపారు. చర్చలపై ఇరాన్ దౌత్యవేత్త ఒకరు స్పందిస్తూ సానుకూలంగానే చర్చలు ప్రారంభమయ్యాయని ఆయన చెప్పారు.

# విద్యతో పాటు సంస్కారం కూడా నేర్పండి

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం.. భారతదేశమని అన్నారు వెంకయ్యనాయుడు. ఈ మధ్యకాలంలో కొంతమంది నాయకులు విర్రవీగుతూ బూతులు తిడుతున్నారని విమర్శించారు. అలాంటి వారికి ప్రజలు పోలింగ్ బూత్‌లోనే తగిన సమాధానం చెప్పాలన్నారు. రాజకీయ నాయకులకు బూతులు మాట్లాడటం ఒక ఫ్యాషన్‌లా మారిపోయిందని మండిపడ్డారు. ఎంత ఎక్కువ బూతులు మాట్లాడితే అంత పబ్లిసిటీ వస్తుందని కొందరు భావిస్తున్నారని విమర్శించారు. రాజకీయ నాయకులు అందరికీ ఆదర్శంగా ఉండాలని మాజీ ఉపరాష్ట్రపతి సూచించారు. కార్యక్రమంలో పెందుర్తి శాసనసభ్యులు కంచికల రమేశ్ బాబు, విశాఖపట్నం మేయర్ పీల శ్రీనివాస్‌లతో పాల్గొన్నారు. ఇందులో భాగంగా స్కూల్ పిల్లలతో కొంతసేపు సరదాగా మాట్లాడిన మాజీ ఉపరాష్ట్రపతి.. ఆ తర్వాత స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు.

# మున్సిపాలిటీలన్నీ మా ఖాతాలోకే...

(మొదటి పేజీ తరువాయి)

బీసీ కులగణన చేపట్టిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన గర్వంగా ప్రకటించారు. తెలంగాణను ఆదర్శంగా తీసుకునే నేడు కేంద్ర ప్రభుత్వం కూడా తలవంచి కులగణన చేపట్టబోతోందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణ విషయంలో దశాబ్దాల నాటి కల సాకారం చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 13,000 కోట్లు వెచ్చించి పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేళినని ఆయన వెల్లడించారు. గత పదేళ్ల పాలనలో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన వారే నేడు నీతులు మాట్లాడుతున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రైతాంగం, పేదలు, నిరుద్యోగులు సంతోషంగా ఉంటే ఓర్వలేక ప్రతిపక్షాలు కారుకూతలు కూస్తున్నాయి. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ , పంచాయతీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పని అయిపోయిందని ప్రచారం చేశారు, కానీ ప్రజలు తమ ఓటుతో మమ్మల్ని ఆశీర్వదించి వారికి బుద్ధి చెప్పారు' అని తుమ్మల గుర్తు చేశారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే స్థాయిలో ప్రతిపక్షాల విమర్శలకు ప్రజలు సమాధానం చెబుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆశించిన స్థాయిలో సహకరించకపోయినప్పటికీ, అవసరమైతే తల తాకట్టు పెట్టయినా సరే అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని మంత్రి తుమ్మల తేల్చి చెప్పారు.

TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

# నాంపల్లి అగ్నిప్రమాదం డీసీపీ స్పందన




**హైదరాబాద్, ఫిబ్రవరి 7 :** హైదరాబాద్ నగరంలోని నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో కీలక పత్రాలు మంటల్లో కాలిపోయినట్లు సమాచారం. అయితే ఈ అగ్నిప్రమాదానికి సంబంధించి.. హైదరాబాద్ పోలీస్ సెంట్రల్ జోన్ డీసీపీ కె.శిల్పవల్లిమీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని ఆమె తెలిపారు.ఈ ల్యాబ్ నుంచే నేరపరిశోధన.ఉదయం 10:00 గంటలకు అగ్ని ప్రమాదంపై సమాచారం అందిందని డీసీపీ శిల్పవల్లి వివరించారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగిందని చెప్పుకొచ్చారు. నేర పరిశోధనకు సంబంధించిన ఫైల్స్, ఎవిడెన్స్‌కు సంబంధించి ఈ ల్యాబ్ నుంచే ఆపరేషన్ జరుగుతుందని తెలిపారు. మంటల్లో కీలక ఫైల్స్ కాలిపోయిన విషయంపై ఇంకా స్పష్టత లేదన్నారు. మొదటి అంతస్తులో కంప్యూటర్స్ ఉంటాయని ఆమె వెల్లడించారు.మంటలను పూర్తిగా అదుపు చేశాం..5 ఫైర్ ఇంజిన్‌ల సాయంతో మంటలను పూర్తిగా అదుపు చేశామని డీసీపీ తెలిపారు. ఈ కార్యాలయంలో పనిచేస్తున్న ఆఫీస్ బాయ్ మంటలను గమనించి సమాచారం అందించారని వివరించారు. ఆఫీస్ బాయ్ గమనించి వెంటనే మంటలార్పే ప్రయత్నం చేశారని అన్నారు. ఈ క్రమంలో అతను అస్వస్థతకు లోనయ్యారని.. వెంటనే 108లో ఆస్పత్రికి తరలించామని డీసీపీ తెలిపారు. ఈ ప్రమాదం జరిగినప్పుడు నలుగురు ఉద్యోగులు లోపలే ఉన్నారన్నారు. మంటలు గమనించి వారు సురక్షితంగా బయటపడ్డారని ఆమె చెప్పారు.విలువైన హార్డ్ డిస్కులు అగ్నికి ఆహుతి: డీఎఫ్ఓ శ్రీ దాస్‌తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో మంటలు అదుపులోకి వచ్చాయని డీఎఫ్ఓ శ్రీ దాస్ తెలిపారు. మొదటి అంతస్తులోని వివిధ కేసులకు సంబంధించిన సీజ్డ్ ప్రాపర్టీ విభాగంలో అగ్నిప్రమాదం సంభవించిందన్నారు. చాలా విలువైన హార్డ్ డిస్కులు, డాక్యుమెంట్స్ అగ్నికి ఆహుతయ్యాయని వివరించారు. ఇవాళ ఉదయం 10:22 గంటలకు అగ్నిప్రమాదం గురించి సమాచారం అందిందని ఆయన అన్నారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నామని.. అప్పటికే మంటలు ఎగసి పడుతున్నాయని తెలిపారు. కెమికల్ ల్యాబ్ మెటీరియల్ మొత్తం రెండో అంతస్తులో ఉందని చెప్పుకొచ్చారు. అయితే రెండో అంతస్తుకు మంటలు వ్యాపించలేదన్నారు. మొదటి అంతస్తులో సెన్సిటివ్‌గా ఉన్న ప్లాస్టిక్ వస్తువుల కాలిపోయాయని వివరించారు.హార్డ్ డిస్కులు పూర్తిగా కాలిపోయాయా? పాక్షికంగా కాలాయా? అన్నది పరిశీలించాలని డీఎఫ్ఓ తెలిపారు.

# హరీశ్‌రావుకు నిరసన సెగ డౌన్ డౌన్ అంటూ హోరెత్తిన నినాదాలు




**సిద్దిపేట, ఫిబ్రవరి 7 :** గజ్వేల్ – ప్రజ్ఞాపూర్‌లోని ముంపు గ్రామాల్లో శనివారం మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి వెళ్లిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుకు( నిరసన సెగ తగిలింది. హరీశ్ రావు రాకముందే.. ఆర్ అండ్ ఆర్ కాలనీ ముంపు గ్రామాల ప్రజలు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా నిరసనకారులు 'హరీశ్‌రావు డౌన్ డౌన్' అంటూ నినాదాలు చేశారు. మరోవైపు బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా ప్రతి నినాదాలు చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.ముంపు గ్రామాల బాధితులు, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య పోటా పోటీ నినాదాలు కొనసాగాయి. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారి, ఇరువర్గాలు ఒకరిపై ఒకరు చెప్పులు విసురుకోవడంతో స్వల్ప ఘర్షణ చోటుచేసుకుంది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు.. ఇరువర్గాలకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు స్వల్పంగా లాఠీఛార్జ్ చేయడంతో ఉద్రిక్తత కొంతమేర తగ్గింది. ఈ పరిణామాల నేపథ్యంలో హరీశ్‌రావు.. గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లోనే నిలిచిపోయినట్లు సమాచారం. ప్రస్తుతం అక్కడ భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# హైదరాబాద్‌కు దీటుగా మెగా సిటీ కారిడార్ రేవంత్ సర్కార్ పెంటాసిటీ మాస్టర్ ప్లాన్ ఆ 5 నగరాలను కలుపుతూ



**హైదరాబాద్, ఫిబ్రవరి 7 :** తెలంగాణలో అభివృద్ధి అంతా హైదరాబాద్ చుట్టూనే కేంద్రీకృతమై ఉంది. ఇది కాదనలేని సత్యం. తెలంగాణ వ్యాప్తంగా డెవలప్‌మెంట్ జరగాలంటే నగరాలను విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. హైదరాబాద్ తర్వాత అతి పెద్ద నగరాలుగా వరంగల్, కరీంనగర్ పట్టణాలు నిలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి సరికొత్త, వినూత్నమైన విజన్‌ను ఆవిష్కరించారు. ఇప్పటికే 'ఫ్యూచర్ సిటీ' పేరుతో హైదరాబాద్ రూపురేఖలను మారుస్తున్న ప్రభుత్వం.. తాజాగా వరంగల్ ట్రై సిటీలు– హుజూర్‌నగర్, కరీంనగర్ నగరాలను కలిపి 'పంచనగరి' (్రావత్ఖుఎఫ్ఎ )గా తీర్చిదిద్దే బృహత్తర సంకల్పం తీసుకుంది. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. కరీంనగర్ జిల్లాలో పర్యటించిన సీఎం రేవంత్ చేసిన ప్రకటన ఉత్తర తెలంగాణ భవిష్యత్తును మార్చే ఒక మాస్టర్ ప్లాన్‌లా కనిపిస్తోంది.ప్రస్తుతం హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలుగా ఉండగా.. సైబరాబాద్‌తో కలిపి అది ట్రై సిటీగా మారింది. ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీ పూర్తయితే అది క్వాడ్ సిటీ అవుతుంది. అయితే, ఉత్తర తెలంగాణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని వరంగల్, హన్మకొండ, కాజీపేట (త్రినగరి) ప్రాంతాలను కరీంనగర్, హుజూరాబాద్‌లతో అనుసంధానిస్తూ ఒకే 'సిటీ బెల్ట్'గా మార్చాలని రేవంత్ ప్లాన్ చేస్తున్నారు. ఇదే రేవంత్ రెడ్డి కలలుగంటున్న 'పంచనగరి'.అభివృద్ధే ధ్యేయంగా.హైదరాబాద్ నగరంపై విపరీతమైన ఒత్తిడిని తగ్గించి, ఉపాధిని వికేంద్రీకరించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశంగా తెలుస్తోంది. ఈ కారిడార్‌లో వరంగల్, కరీంనగర్ నగరాల వెలుపల రింగ్ రోడ్లను () నిర్మించి, వాటిని అనుసంధానించడం ద్వారా రవాణా వేగవంతం చేయటం లక్ష్యంగా పెట్టుకున్నారు. రెండు నగరాల మధ్య భారీ ఇంటిగ్రేటెడ్ డంప్ యార్డ్‌ను ఏర్పాటు చేసి, బయో వేస్ట్ పవర్ ప్లాంట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయడం, ఐటీ సెక్టార్ హబ్‌లను ఏర్పాటు చేయడంతో పాటు, ఇతర ఉపాధి మార్గాలకు ఈ ప్రాంతాన్ని కేంద్రంగా మార్చటం లక్ష్యంగా పెట్టుకున్నారు. వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయం పూర్తి చేయడం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ఏర్పాటు ఈ ప్రాజెక్టులో కీలకంగా మారనున్నాయి.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను రేవంత్ రెడ్డి మూడు మండలాలుగా విభజించారు. : హైదరాబాద్ లోపల ఉండే కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ, , ప్రతిపాదిత ప్రాంతీయ రింగ్ రోడ్ మధ్య ఉన్న తయారీ రంగం. =ూ=జు: రీజినల్ రింగు రోడ్డుకు అవల ఉండే వ్యవసాయ అనుబంధ రంగాల ప్రాంతం. ఈ విభజనలో వరంగల్–కరీంనగర్ కారిడార్ తెలంగాణకు మరో హైదరాబాద్‌లా నిలవనుంది. తెలంగాణ అభివృద్ధి అంటే కేవలం హైదరాబాద్ మాత్రమే కాకుండా.. టైర్–2 నగరాలను ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా సమతుల్య అభివృద్ధి సాధ్యవ ువుతుందని ప్రభుత్వం భావిస్తోంది. వరంగల్ ఇప్పటికే విద్యా కేంద్రంగా ఉంది. దానికి కరీంనగర్ పారిశ్రామిక శక్తి తోడైతే ఉత్తర తెలంగాణ ఒక శక్తివంతమైన గ్రోత్ ఇంజిన్‌గా మారు నుంది. స్థానిక యువతకు ఉపాధి లభించడమే కాకుండా, ఎస్టేట్, వ్యాపార రంగాలు కొత్త పుంతలు తొక్కే ఛాన్స్ ఉంది.

# విజయశాంతి రెడ్డి సూసైడ్ కేసు అసలు నిజాన్ని బయటపెట్టిన పోలీసులు




**హైదరాబాద్, ఫిబ్రవరి 7:** హైదరాబాద్ శివారులోని చర్లపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో జరిగిన తల్లీపిల్లల సూసైడ్ కేసులో మిస్టరీ వీడింది. డిప్రెషన్‌తోనే విజయశాంతి రెడ్డి ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసుల విచారణలో నిర్ధారణ అయింది. కొన్నాళ్లుగా ఆమె మానసిక ఒత్తిడితో బాధపడుతున్నట్టు గుర్తించారు. ఈ కేసుపై మరింత లోతుగా విచారణ చేపట్టారు పోలీసులు. మొదటి నుంచీ పిల్లలు తల్లి మాట తూచా తప్పకుండా పాటించేవారని తెలుస్తోంది. పిల్లలపై ఉన్న ఆ కంట్రోల్‌తోనే విజయశాంతి రెడ్డి వారిని వెంట తీసుకెళ్లారు.తల్లి ఏం చెప్పినా చేసేందుకు సిద్ధమైన పిల్లలు.. ఆమెతో కలిసి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ ఘటనలో రెండో ఫోన్ వాడారనే ప్రచారంలో నిజం లేదని పోలీసులు తెలిపారు. చనిపోవడానికి ముందు వారం రోజుల కాల్ డేటాపై విచారణ జరిపిన పోలీసులు.. ఎలాంటి అనుమానాస్పద అంశాలూ లభించలేదని తేల్చారు.కాగా.. జనవరి 30న రాత్రి చర్లపల్లి– ఘట్‌కేసర్ మధ్య రైల్వే ట్రాక్‌లపై సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని విజయ శాంతి రెడ్డి (38), ఆమె కుమార్తె చేతన రెడ్డి (18), కుమారుడు విశాల్ రెడ్డి (17)లు గూడ్స్ రైలు కింద పడి మృతి చెందారు. ఘటనా స్థలంలో విజయశాంతి రెడ్డి కారులో సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తనకు జీవించాలని లేదని, పిల్లలను ఒంటరిగా వదలి వెళ్లలేను.. అంటూ రాశారు. ఈ కేసు విచారణలో భాగంగా విజయ ఫోన్, ల్యాప్‌టాప్‌లను ఫోరెన్సిక్ అనాలిసిస్‌కు పంపించారు. చివరకు డిప్రెషన్‌తోనే ఆమె తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసుల విచారణలో తేలింది.

# మార్చి 15 నుంచి అమల్లోకి వాహన్ ఇక ఆర్‌సీ కోసం ఎదురుచూపులు ఉండవు




**హైదరాబాద్, ఫిబ్రవరి 7 :**తెలంగాణ రాష్ట్రంలోని వాహనదారులకు ప్రభుత్వం ఒక తీపి కబురు అందించింది. వాహనాల రిజిస్ట్రేషన్, సంబంధిత సేవలను పూర్తిగా సరళతరం చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి చెందిన 'వాహన్' పోర్టల్‌ను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయ ుంచింది. ఈ కొత్త విధానం మార్చి 15 నుంచి అధికారికంగా ప్రారంభం కానుంది. దీనివల్ల మధ్యవర్తుల ప్రమేయం తగ్గి, పారదర్శకమైన సేవలు నేరుగా ప్రజల అరచేతిలోకి రానున్నాయివాహన్ పోర్టల్‌తో మారనున్న సేవలు:ఇప్పటివరకు రాష్ట్ర రవాణా శాఖ సొంత సాఫ్ట్‌వేర్ ద్వారా సేవలను అందించేది. అయితే, ఇప్పుడు జాతీయ స్థాయి పోర్టల్ అయిన 'వాహన్'లోకి మారడం వల్ల వాహనదారులకు అనేక లాభాలు కలగనున్నాయి.పేపర్‌లెస్ రిజిస్ట్రేషన్: కొత్త వాహనం కొన్నప్పుడు ఆర్‌టీఓ ఆఫీసుకి వెళ్లి గంటల కొద్దీ లైన్లలో నిలబడాల్సిన పని ఉండదు. డీలర్ పాయింట్ వద్దే ఆన్‌లైన్‌లో పత్రాలను అప్‌లోడ్ చేసి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవచ్చు.స్మార్ట్ ఆర్‌సీ నేరుగా ఇంటికే: రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యాక, మీ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ నేరుగా పోస్ట్ ద్వారా మీ ఇంటి చిరునామాకే వస్తుంది. దీనివల్ల ఆఫీసుల చుట్టూ తిరిగే శ్రమ తప్పుతుంది.నేషనల్ డేటాబేస్ అనుసంధానం: మీ వాహనం వివరాలన్నీ జాతీయ స్థాయి డేటాబేస్‌లో ఉండటం వల్ల, దేశంలో ఎక్కడైనా ట్రాఫిక్ పోలీసులు అడిగినప్పుడు ఆన్‌లైన్‌లో వివరాలు చూపెట్టడం సులభం అవుతుంది.ఆన్‌లైన్ ఫీజు చెల్లింపు: గ్రీన్ ట్యాక్స్, లైఫ్ టైమ్ ట్యాక్స్ లేదా ఇతర రుసుములను నేరుగా పోర్టల్ ద్వారా డెబిట్/క్రెడిట్ కార్డులు లేదా యూపీఐ ) ద్వారా చెల్లించవచ్చు.ఎందుకు ఈ నిర్ణయం?రవాణా శాఖలో అవినీతిని అరికట్టడానికి, ప్రజలకు త్వరితగతిన సేవలను అందించడానికి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. 'వాహన్'తో పాటు లైసెన్స్ సేవల కోసం ఇప్పటికే 'సారథి' () పోర్టల్‌ను రాష్ట్రంలో విజయవంతంగా అమలు చేస్తున్నారు. మార్చి 15 నుంచి రెండు వ్యవస్థలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడంతో తెలంగాణ రవాణా శాఖ పూర్తి డిజిటలైజ్ కానుంది.

# లోన్ యాప్స్ కిరాతకం ఐదు నెలల్లో రూ.36 లక్షల అధిక వసూలు




**హైదరాబాద్, ఫిబ్రవరి 7:** నేటి డిజిటల్ యుగంలో 'తక్షణ రుణం' అంటూ సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు. సామాన్యుల పాలిట మృత్యుపాశాలుగా మారుతున్నాయి. తాజాగా హైదరాబా ద్‌లోని సనత్ నగర్‌కు చెందిన ఒక వ్యక్తి, అక్రమ లోన్ యాప్‌ల వేధింపులు తాళలేక ఏకంగా రూ.36.16 లక్షలు పోగొట్టుకున్న ఘటన కలకలం రేపుతోంది.అసలేం జరిగింది?బాధితుడు 2025 ఆగస్టులో గూగుల్ ప్లే స్టోర్ నుంచి 'లోన్ రాడార్', 'క్విక్ ఫండ్స్' అనే యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకున్నాడు. మొదట్లో చిన్న మొత్తంలో రుణం తీసుకున్న ఆయన.. దానిని సకాలంలో తిరిగి చెల్లించాడు. బాధితుడి నిజాయతీని ఆసరాగా చేసుకున్న ఆయా లోన్ యాప్‌ల నిర్వాహకులు.. అసలు అడగకుండానే ఆయన ఖాతాలోకి భారీ మొత్తంలో డబ్బులు జమ చేయడం ప్రారంభించారు.వేధింపుల పర్వం.. 6వ రోజు నుంచే నరకం7 రోజుల గడువు అని చెప్పి, 6వ రోజు నుంచే లోన్ యాప్ నిర్వాహకులు అసలు స్వరూపాన్ని బయటపెట్టారు. యాప్ ద్వారా అతని పర్సనల్ డేటా చోరీ చేశారు. సదరు లోన్ యాప్స్ డౌన్లోడ్ చేసే సమయంలో బాధితుడి అనుమతితో కాంటాక్ట్ లిస్ట్, గ్యాలరీని యాక్సెస్ చేసుకున్నారు.మార్ఫింగ్ మాయాజాలం.. బ్లాక్ మెయిలింగ్బాధితుడి ఫోన్ నుంచి ఫొటోలను సేకరించి, వాటిని అశ్లీల చిత్రాలుగా మార్చారు. డబ్బులు కట్టకపోతే ఆ అశ్లీల చిత్రాలను.. అతడి బంధువులు, స్నేహితులకు పంపిస్తామని బెదిరింపులకు దిగారు.

# విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించేలా సిలబస్‌లో మార్పులు



**హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 7:** కాకతీయ విశ్వవిద్యాలయంలో బోధన, పరిశోధనల నాణ్యతను మరింత మెరుగుపరిచే దిశగా పాఠ్యప్రణాళికలో విస్తృతమైన, సమకాలీన మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయంలోని సైన్స్ విభాగాధిపతులు, పాఠ్యప్రణాళిక కమిటీ అధ్యక్షుడు, సైన్స్ విభాగాల డీన్ జి.హనుమంతు సమక్షంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా వీసీ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించేలా, సమాజ అవసరాలకు అనుగుణంగా సిలబస్‌లో మార్పులు తీసుకురావాలని సూచించారు. 2026– 27 విద్యా సంవత్సరం నుంచే ఈ మార్పులు అమలులోకి వచ్చే విధంగా ఒక నెల వ్యవధిలో పాఠ్య ప్రణాళికను పునఃసిద్ధం చేయాలని ఆయా విభాగాలను ఆదేశించారు. ప్రతి సబ్జెక్టుకు అనుగుణంగా భారతీయ జ్ఞాన వ్యవస్థ (ఇండియన్ నాలెడ్జ్? సిస్టమ్)కు సంబంధించిన అంశాలను పాఠ్య ప్రణాళికలో తప్పనిసరిగా చేర్చాలని సూచించారు.భారతదేశానికి చెందిన సంప్రదాయ విజ్ఞానం, శాస్త్రీయ ఆలోచనలు, పరిశోధనా విధానాలు విద్యార్థులకు అవగాహన కలిగేలా ఈ అంశాలు ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదపడేలా విలువాధారిత అదనపు కోర్సులు (వాల్యూ అడిషన్ కోర్సులు) ప్రతి విభాగంలో తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. సిలబస్ ను రూపొందించే సమయంలో పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, పరిశ్రమలు, ఇతర సంబంధిత వర్గాల (స్టేక్ హోల్డర్లు) అభిప్రాయాలు, సూచనలు కూడా తీసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయిలో పోటీ సామర్థ్యాన్ని పెంచుతుందని. ప్రస్తుత ప్రపంచ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కృత్రిమ మేధస్సు (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్)తోపాటు క్వాంటం సాంకేతికతల వంటి ఆధునిక, భవిష్యత్ ప్రాధాన్యత కలిగిన అంశాలను పాఠ్య ప్రణాళికలో పొందుపరచాలని ప్రతాప్‌రెడ్డి సూచించారు. ఇది విద్యార్థుల్లో అంతర్జాతీయ స్థాయిలో పోటీ సామర్థ్యాన్ని పెంచుతుందని, ప్రతి కోర్సుకు సంబంధించి కోర్సు ఫలితాలు, కార్యక్రమ ఫలితాలు, కార్యక్రమానికి ప్రత్యేకమైన ఫలితాలను (కోర్సు అవుట్ కమ్‌లు, ప్రోగ్రాం అవుట్ కమ్ లు, ప్రోగ్రాం స్పెసిఫిక్ అవుట్ కమ్‌లు) స్పష్టంగా పాఠ్యప్రణాళికలో పొందుపరచాలని ఆయా విభాగాల అధ్యయన మండలి సభ్యులు(బోర్డు ఆఫ్ స్టడీస్) ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా కోర్సుల రూపకల్పనలో విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, పరిశోధన దృక్పథం, ఉద్యోగావకాశాలు, సమకాలీన సమాజ సమస్యలకు పరిష్కారాలు సూచించే అంశాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పాఠ్యప్రణాళిక విద్యార్థులను ఉద్యోగోన్ముఖులుగా, పరిశోధనాభిలాషులుగా తీర్చిదిద్దేలా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వివిధ సైన్సు విభాగాల విభాగాధిపతులు, పాఠ్యప్రణాళిక అధ్యక్షుడితోపాటు డీన్ ఆచార్య జి.హనుమంతు, పరీక్షల నియంత్రణ అధికారి రాజేందర్, కాంపస్ కాలేజీ టి.మనోహర్, ఐ.క్యు.ఎ.సి. డైరెక్టర్ ఎస్.నరసింహాచారి, బి.వెంకట్రామరెడ్డి, మామిడాల ఇస్తారి పాల్గొన్నారు.

# రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయం బీఆర్ఎస్ నాయకుడు రవికుమార్



**కోటగిరి, ఫిబ్రవరి 7 :** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్ల కాలంలో తెలంగాణ ప్రజలు విసుగెత్తిపోయారని, కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వమని చేతల ప్రభుత్వం కాదని వచ్చి రెండేళ్లలో కేసీఆర్ కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ కోటగిరి మండల నాయకులు తెల్ల రవికుమార్ అన్నారు.కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణం మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ సభకు కోటగిరి మండలం నుండి బైక్ ర్యాలీతో శనివారం తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా తేళ్ల రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరిచ్చిందన్నారు. తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీకి విశేష స్పందన వస్తుందన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు. బహిరంగ సభకు తరలిన వెళ్లిన వారిలో కప్ప సంతోష్, గంగా ప్రసాద్ గౌడ్, శంకర్ గౌడ్, జలాల్, దేవేందర్, ఏత్తొండ మాజీ ఎంపిటిసి ఫారూఖ్దితరులు ఉన్నారు.

# నగరపాలక సంస్థలుగా మల్కాజిగిరి, సైబరాబాద్ - గ్రేటర్‌లో 6 కొత్త జోన్లు

**హైదరాబాద్:** 300 డివిజన్లతో దేశంలోనే అతి పెద్ద మహానగరంగా విస్తరించిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్?(జీహెచ్ఎంసీ)ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 10వ తేదీన మూడు కార్పొరేషన్లుగా విభజించనుంది. ఈ నేపథ్యంలోనే ఆయా కార్పొరేషన్లు ఏ విధంగా ఏర్పాటు కానున్నాయి? వాటి పేర్లు ఏంటి? ఎంత జనాభాతో ఏర్పాటు కాబోతున్నాయనే ప్రశ్నలు హైదరాబాద్? నగరవాసుల్లో తీవ్ర ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. అదే సమయంలో ప్రస్తుత కార్పొరేటర్ల పదవీకాలం పూర్తవనుండటంతో తర్వాత నగర పాలన ఏ విధంగా ఉండనుందనేటువంటి చర్చ ప్రస్తుతం జరుగుతోంది.17 ఏళ్ల తర్వాత ప్రత్యేక అధికారి పాలన : భాగ్యనగరంలో? 17 ఏళ్ల తర్వాత స్పెషల్ ఆఫీసర్ పాలన రాబోతుంది. పాలకమండలి లేనప్పుడు మేయర్‌కు సమాన హోదాలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ప్రత్యేక అధికారులను నియమించి పరిపాలనను నిర్వర్తిస్తుంది. చివరి సారిగా 2008 సెప్టెంబరు 4వ తేదీ నుంచి 2009 డిసెంబరు 4వ తేదీ వరకు ఎస్.పి.సింగ్ కమిషనర్, ప్రత్యేక అధికారి హోదాలో జీహెచ్ఎంసీ పరిపాలన బాధ్యతలను చేపట్టారు. ఆయనకు ముందు అంటే 12 మున్సిపాలిటీలను హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేసి జీహెచ్ఎంసీని ఏర్పాటు చేసినప్పుడు గ్రేటర్ హైదరాబాద్ మొట్టమొదటి కమిషనర్, స్పెషల్ ఆఫీసర్?గా సి.వి.ఎస్.కె.శర్మ నియామకం అయ్యారు. ఆయన 2007 ఏప్రిల్ 16వ తేదీ నుంచి 2008 సెప్టెంబరు 4వ తేదీ వరకు పని చేశారు.జనాభా 1.34 కోట్లు : పాత జీహెచ్ఎంసీలో రమారమి కోటి మంది జనాభా ఉండేది. పాత గ్రేటర్ హైదరాబాద్‌తో పోలిస్తే ఆయా స్థానిక సంస్థలు రెట్టింపు విస్తీర్ణంలో ఉన్నాయి. జనాభా మాత్రం 30లక్షలే. వాటి పరిధిలో 47 డివిజన్లు ఏర్పాటయ్యాయి.

TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

# సీమ ప్రాజెక్టులపై మాట్లాడే అర్హత వైసీపీకి లేదు



**రామగిరి(అనంతపురం):** రాయలసీమ ప్రాజెక్టు గురించి మాట్లాడే అర్హత వైసీపీ నాయకులకు లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మండలంలోని కుంటిమద్ది చెరువును శుక్రవారం ఆమె పరిశీలించి, గంగపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాయలసీమకు ఏదో ద్రోహం జరిగిపోయిందని ఊగిపోతున్న వైసీపీ నాయకులకు కళ్లముందే హంద్రీనీవా నీరు పారుతున్న దృశ్యాలు కనిపించలేదా అని ప్రశ్నించారు. కరువుతో అల్లాడుతున్న అనంతపురం జిల్లాకు ప్రస్తుతం 40 టీఎంసీల మేర నీరు వస్తోందంటే అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపే కారణమన్నారు.గత ఐదేళ్లలో సీమకు నీరందించే ప్రాజెక్టులపై వైసీపీ ప్రభుత్వం ఎంత ఖర్చుచేసిందో చెప్పగలరా అని నిలదీశారు. హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. పరిటాల రవీంద్ర అప్పర్ పెన్నార్ ఎత్తిపోతల పథకమే అందుకు నిదర్శనమన్నారు. టీడీపీ హయాంలో రూ.804 కోట్లతో రెండు రిజర్వాయర్ల నిర్మాణంతోపాటు పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు ప్రారంభమయ్యాయన్నారు. కొంతవరకు భూసేకరణతోపాటు 30 శాతం కాలువ పనులు చేశారన్నారు. తరువాత వైసీపీ హయాంలోఓ ఏం పనులు చేశారో చెప్పాలంటూ నిలదఉన్నవి రద్దు చేసి.. కొత్తవి తెస్తామని ప్రగల్భాలు పలికి.. ఆఖరుకు చేసింది ఏమీలేదన్నారు. అనుమతులు లేకుండానే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను ప్రారంభించి, రూ.900 కోట్లు కొల్లగొట్టారన్నారు. వాస్తవంగా ఈ ప్రాజెక్టుకు అనుమతులు లేనికారణంగా 2020లోనే ఆపేశారన్నారు. కూటమి ప్రభుత్వం 19 నెలల్లోనే రూ.8వేల కోట్లు సీమ ప్రాజెక్టులకు ఖర్చు చేసిందన్నారు. వైసీపీ నేతలు ఉనికి కాపాడుకునేందుకే మాట్లాడుతున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో ఉద్యోగాల పేరుతో లక్షల్లో కుచ్చుటోపీ



**విశాఖపట్నం, ఫిబ్రవరి 7 :** పోలీస్ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి అమాయకుల నుంచి చెల్లుబోయిన లోచన కుమార్ అనే వ్యక్తి నకిలీ డీఎస్పీ వేషంలో లక్షల రూపాయల వసూళ్లకు పాల్పడ్డాడు. ఈ వ్యవహారం ప్రస్తుతం.. విశాఖ నగరంలో సంచలనం సృష్టిస్తోంది. 2019 నుంచి 2026 వరకు తాను డీఎస్పీ, ఎస్పీ అని చెబుతూ పలు మోసాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై విశాఖ పోలీసులు సీరియస్‌గా దర్యాప్తు చేపట్టారు. నెల్లూరు డీటీసీ(డిస్టిక్ ట్రైనింగ్ సెంటర్)లో గెస్ట్ ఫ్యాకల్టీగా వెళ్లిన నకిలీ డీఎస్పీ.. పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు. ఫేక్ ప్రచారాలు.నెల్లూరులో దొరికిన నకిలీ డీఎస్పీని విశాఖపట్నానికి తీసుకువచ్చారు పోలీసులు. గ్రూప్ 1 పరీక్షల్లో సత్తా చాటినట్లు లోచన కుమార్ పలు పత్రికల్లో ఫేక్ ప్రచారాలు చేశాడు. అతడిపై విశాఖ సిటీ పరిధిలోని ఎయిర్‌పోర్ట్ పీఎస్‌లో రెండు కేసులు, ఎంవీపీ పీఎస్, మల్కాపురం పీఎస్, ఫోర్త్ టౌన్ పీఎస్‌లలో చీటింగ్, ఎక్స్‌టార్షన్, జాబ్ ఫ్రాడ్ వంటి కేసులపై ఎఫ్ఐఆర్ నమోదయ్యాయి. సివిక్ సెంటర్ ఐఏఎస్ అకాడమీలో శిక్షణ తీసుకున్నట్లు సోషల్ మీడియాలో బిల్డప్ ప్రచారాలకు దిగాడు. లోచన కుమార్ మోసాలపై విశాఖపట్నం పోలీసులు విచారణ చేపట్టారు.నగర పోలీసుల ప్రత్యేక దర్యాప్తు.నకిలీ డీఎస్పీ లోచన కుమార్ మోసాలపై విశాఖపట్నం నగర పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇతనికి సహకరించిన వ్యక్తులు ఇంక ఎవరైనా ఉన్నారా? నగదు లావాదేవీలు ఎవరెవరి ఖాతాల్లోకి వెళ్లాయి.? ఇతర జిల్లాల్లోనూ ఇలాంటి కేసులు ఏమైనా ఉన్నాయా.? అనే కోణాల్లో పోలీసుల దర్యాప్తు కొనసాగుతున్నట్లు సమాచారం.అభ్యర్థులకు పోలీసుల సూచనలు.ఈ కేసు నేపథ్యంలో పోలీసులు అభ్యర్థులకు ముఖ్య సూచనలు చేస్తున్నారు. పోలీస్, ఇతర ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో ఎవరు డబ్బులు అడిగినా వెంటనే అప్రమత్తంగా ఉండాలని, అధికారిక నోటిఫికేషన్లు, నియామక ప్రక్రియల ద్వారానే ఉద్యోగాలు వస్తాయని పోలీసులు గుర్తు చేశారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు ఉద్యోగాలిప్పిస్తామని చెప్పి డబ్బులడిగితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

# పోలీసుల సూచనలు బేఖాతరు జోగి రమేష్‌పై నాన్ బెయిలబుల్ కేసు



**ఎన్టీఆర్ జిల్లా, ఫిబ్రవరి 7:** వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి జోగి రమేష్‌పై నాన్ బెయిలబుల్ కేసు నమోదైంది. ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ఎస్ఐ రవి వర్మ ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇటీవల ఇబ్రహీంపట్నంలో పర్యటించిన సందర్భంగా జోగి రమేష్ ఆధ్వర్యంలో.. వైసీపీ నేతలు బైక్ ర్యాలీ, భారీ జనసమీకరణ చేపట్టారు. ఈ కార్యక్రమాల వల్ల పబ్లిక్ న్యూసెన్స్‌కు కారణమయ్యారని, పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.జన సమీకరణ చేయొద్దని అంతకుముందే జోగి రమేష్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ పోలీసుల సూచనలను బేఖాతరు చేస్తూ మాజీ మంత్రి వ్యవహరించారని ఎస్ఐ రవి వర్మ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలోనే జోగి రమేష్‌పై బైక్ ర్యాలీ, పబ్లిక్ న్యూసెన్స్, పోలీసు విధులకు ఆటంకం తీసుకురావడం వంటి ఆరోపణలపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేశారు పోలీసులు.

# జగన్ పర్యటనలకు పోలీసుల అనుమతి తీసుకోవడం లేదు




**అమరావతి :**
వైఎస్ జగన్ ఏపీలో పర్యటించటప్పుడు పోలీసుల అనుమతి తీసుకోవడం లేదని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. జగన్ వివిధ జిల్లాల్లో పర్యటించేటప్పుడు పోలీసుల నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు అని ప్రశ్నించారు. కనీస విచక్షణ లేకుండా ఇష్టాను సారం వెళ్తానంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కాగా, మాజీ మంత్రి జోగి రమేష్ పై పోలీసులు కేసు నమోదు చేశారు.జగన్ పర్యటనలో పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని ఎస్ రవి వర్మ ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా, జగన్ పర్యటన నేపథ్యంలో జన సమీకరణ చేయొద్దని పోలీసులు జగి రమేష్‌కు ముందే నోటీసులు జారీ చేశారు. అయితే పోలీసుల సూచనలు ఉల్లంఘిస్తూ భరీ జన సమీకరణతో బైక్ ర్యాలీ తీయడమే కాకుండా పోలీసుల విధులకు ఆటంకం కలిగింరని అభియోగం మోపుతూ కేసు నమోదు చేశారు.

# నంది అవార్డులపై మంత్రి కందుల దుర్గేశ్ కీలక ప్రకటన



**రాజమండ్రి, ఫిబ్రవరి 7 :** నంది అవార్డులపై ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ కీలక ప్రకటన చేశారు. నంది నాటకోత్సవాలు, అవార్డులపై కార్యాచరణ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడామని తెలిపారు. రెండు, మూడు నెలల్లోనే నంది అవార్డులు ప్రదానం చేస్తామని స్పష్టం చేశారాయన. ఫిలిం టూరిజాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని వ్యాఖ్యానించారు. శనివారం రాజమండ్రిలో మంత్రి కందుల దుర్గేశ్ పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అందుబాటులోకి సీ ప్లేన్ టూరిజం..కొత్త టూరిజం పాలసీ ద్వారా ఏపీలో 4,373 హోటల్స్‌లో రూమ్‌లు ఏర్పాటు చేశామని మంత్రి దుర్గేశ్ పేర్కొన్నారు. రూ.428 కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని వివరించారు. ఈ ఏడాది నుంచి సీ ప్లేన్ టూరిజాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. 7 యాంకర్ హబ్‌లు ఏర్పాటు చేశామన్న ఆయన.. రూ.115 కోట్లతో హరిత హోటల్స్‌ను ఆధునికీకరించామని వెల్లడించారు. పురాతన మండువా ఇళ్లను.. హోంస్టేలుగా అభివృద్ధి చేస్తామన్నారు.వైభవంగా గోదావరి పుష్కరాలు..ఏపీలో ఉన్న 21 పుణ్యక్షేత్రాల్లో టెంట్‌హౌస్‌లు ఏర్పాటు చేస్తామని మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. ఏపీలో 21 హౌస్‌బోట్లు అందుబాటులోకి తీసుకువస్తామని వివరించారు. ఈ ఏడాది జూన్ 26 నుంచి జులై 7 వరకు గోదావరి పుష్కరాలని అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈ పుష్కరాల్లో తొక్కిసలాట ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. సూర్యరాయ ఆంధ్ర నిఘంటువును తిరిగి ముద్రించేందుకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. అంతర్జాతీయ పర్యాటక డెస్క్‌ను ఏర్పాటు చేస్తామన్న దుర్గేశ్.. వెల్‌నెస్ సెంటర్లను సముద్ర తీర ప్రాంతంలో ఏర్పాటుచేసి పర్యాటక భవన్‌ను అమరావతిలో ఏర్పాటు చేస్తామని చెప్పుకొచ్చారు. వైసీపీ హయాంలో పర్యాటక నాశనం చేశారని ఆరోపించారు. జగన్ హయాంలో కళాకారులను ఏగా చూశారని మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# శ్రీశైలం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం



**నంద్యాల, ఫిబ్రవరి 7:** శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో(ఆదివారం) నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు సీఎం చంద్రబాబును( ఆహ్వానించారు ఆలయ అధికారులు. శనివారం సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, ఆలయ ఛైర్మన్ రమేశ్ నాయుడు, ఈవో శ్రీనివాసరావులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలను ఆయనకు అందజేశారు అర్చక స్వాములు.నుంచి బ్రహ్మోత్సవాలు. .శ్రీశైలంలో ఫిబ్రవరి 8) నుంచి ఈనెల 18 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు 11 రోజుల పాటు ఘనంగా జరగనున్నాయి. గతేడాది కంటే ఈ సంవత్సరం ఎక్కువ మంది భక్తులు తరలివచ్చే అవకాశముందని ఆలయ అధికారులు అంచనా వేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపటారు. ఈ నెల 13 నుంచి నాలుగు రోజుల పాటు ప్రతి భక్తునికి ఉచితంగా లడ్డూ ప్రసాదం అందించనున్నట్లు ఈవో తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మొత్తం 40 లక్షల లడ్డూ ప్రసాదాలు తయారు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఈనెల 14, 15న టోల్ గేట్ల వద్ద టోల్ ఫీజు లేకుండా వాహనాలను అనుమతిస్తున్నట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా.. రోజుకు మూడు స్లాట్లలో మాత్రమే వీఐపీ దర్శనాలకు అనుమతిస్తామని తెలిపారు. భక్తుల రద్దీ కారణంగా రేపటి నుంచి 20వ తేదీ వరకు మల్లికార్జున స్వామివారి స్పర్శ దర్శనం నిలిపివేస్తున్నట్లు ఈవో శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

# కల్తీ నెయ్యి కేసులో క్లీన్చిట్ ఎవరిచ్చారు జగన్‌కు కేంద్ర మంత్రి సూటిప్రశ్న



**తిరుపతి, ఫిబ్రవరి 7:** టీటీడీ కల్తీ నెయ్యి కేసులో బీజేపీ సరిగ్గా స్పందించటం లేదని చెప్పటం సరికాదని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ(అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ నేతల్లా తాము అమ్మనా బూతులు తిట్టాలా అని ప్రశ్నించారు. కల్తీ నెయ్యి విషయంలో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయని ఆయన ఆరోపించారు. భోలేబాబాకు అసలు పాల ఉత్పత్తి లేదని, పాలు సేకరించలేదని, డెయిరీ లేదని.. కానీ సింథటిక్ నెయ్యి చేశారని విమర్శించారు. జగన్ క్లీన్‌చిట్ ఇచ్చినట్లు చెప్తున్నారని.. కానీ ఎవరిచ్చారో చూపించాలని కేంద్ర మంత్రి సవాల్ విసిరారు.వారికి శిక్ష తప్పదు.టీటీడీలో టెండర్ల నిబంధనలలో పెద్దఎత్తున మార్పులు చేశారని శ్రీనివాస వర్మ ఆరోపించారు. ఆ నెయ్యితోనే స్వామి వారికి దీపం పెడతారని, హారతి ఇస్తారని.. అలాంటి నెయ్యిని కల్తీ చేశారని ఆయన అన్నారు. 2022లోనే రిపోర్ట్ ఇస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. అర్హత లేనివారికి ఎలా నెయ్యి కాంట్రాక్టు ఇస్తారని నిలదీశారు. ఒక లీటరు పాలు కూడా సేకరించని వారికి నిబంధనలను మార్చేసి ఎలా కాంట్రాక్ట్ ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జంతువుల కొవ్వు కలిసిందని ఎన్డీడీబీ రిపోర్ట్ ద్వారా బయట పడిందన్నారు. సిట్ తుది నివేదికలో ఆ రిపోర్టును ట్యాంపరింగ్ చేసి ఉంటే అలాచేసిన వారికి శిక్ష తప్పదని మంత్రి శ్రీనివాస వర్మ హెచ్చరించారు. సంపూర్ణ సహకారం.దేశంలో ఎక్కడ చూసినా హైవేలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని మంత్రి తెలిపారు. కొత్తగా 7 హైస్పీడ్ కారిడార్‌లను కేంద్రం ప్రకటించిందని, ఏపీ నుంచి 3 కారిడార్‌లు ఏర్పాటు కానున్నాయని చెప్పారు. పోలవరం పూర్తి చేసేందుకు కేంద్రం పూర్తి సహాయ సహకారాలు అందిస్తోందని ఆయన హామీ ఇచ్చారు. బడ్జెట్‌పై అసత్య ప్రచారా న్ని వైసీపీ నేతలు చేస్తున్నారని విమర్శించారు. కోకో జీడిపప్పు, కొబ్బరి ఉత్పత్తులకు బడ్జెట్‌లో ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించామని తెలిపారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం ఎప్పుడూ ముందుంటుందని శ్రీనివాస వర్మ స్పష్టం చేశారు.

# అమరావతిలో క్వాంటమ్ వ్యాలీకి శంకుస్థాపన




**అమరావతి, ఫిబ్రవరి 7:** ఏపీ రాజధాని అమరావతి.. ప్రపంచస్థాయి క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా రూపుదిద్దుకునే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చరిత్రాత్మక ముందడుగు వేశారు. శనివారం తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి పునాదిరాయి పడింది. కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రపంచ క్వాంటమ్ టెక్నాలజీ రంగంలో ఏపీని అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో రూపొందించిన ఈ 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' ప్రాజెక్ట్ రాష్ట్రానికి, దేశానికి మైలురాయిగా నిలవనుంది. భారతదేశంలోనే మొదటి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌కు అమరావతి వేదిక కానుంది.క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, క్వాంటమ్ సెన్సార్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్‌కేర్, ఫైనాన్స్ వంటి కీలక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలు, ఉత్పత్తులు, నైపుణ్యాభివృద్ధికి ఇక్కడ విస్తృత అవకాశాలు ఉంటాయి. ప్రపంచంలోనే అత్యాధునిక క్వాంటమ్ హబ్‌ల సరసన అమరావతిని నిలబెట్టాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టును రూపొందించారు. ఈ వ్యాలీ ఏర్పాటుతో ప్రపంచ స్థాయి పరిశోధన కేంద్రాలు, గ్లోబల్ టెక్ సంస్థల పెట్టుబడులు, స్టార్టప్ ఎకోసిస్టమ్ విస్తరణ, లక్షలాది మంది యువతకు అధునాతన నైపుణ్య శిక్షణ అందుబాటులోకి వస్తాయి. ఆగస్టు నాటికి భవన నిర్మాణం పూర్తిచేసి, డిసెంబర్‌లోపు క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.క్వాంటమ్ టెక్నాలజీ ద్వారా సామాన్యుడి జీవితంలో గణనీయమైన మార్పులు వస్తాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. దీంతో ఫార్మా రంగంలో పరిశోధనలు వేగవంతం కానున్నాయి. వ్యవసాయంలో వాతావరణ అంచనాలు, నీటి వినియోగం, దిగుబడి అంచనాలు కచ్చితంగా ఉండటం, బ్యాంకింగ్ డిజిటల్ లావాదేవీల భద్రత పెరగడం వంటి అనేక ప్రయోజనాలు లభించనున్నాయి. అమరావతి క్వాంటమ్ వ్యాలీ ప్రపంచంలోని బోస్టన్, సింగపూర్, షాంఘై వంటి క్వాంటమ్ కేంద్రాలతో సమానంగా నిలవనుంది. భవిష్యత్తులో అమరావతి.. క్వాంటమ్ కంప్యూటర్ల తయారీకి ప్రపంచ కేంద్రంగా మారనుందని ప్రభుత్వ వర్గాలు ధీమా వ్యక్తం చేశాయి. ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో క్వాంటమ్ కంప్యూటర్ సెంటర్‌ను ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది.క్వాంటమ్ వ్యాలీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సహా ఏపీ మంత్రులు నారా లోకేశ్, నారాయణ, కందుల దుర్గేశ్, తాడికొండ ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమాజానికి ఉపయోగపడేలా విద్యార్థులు ఎదగాలి: వెంకయ్యనాయుడు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 7:** పెందుర్తిలోని బాలాజీ హై ఫీల్డ్స్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యాసంస్థల్లో పిల్లలకు విద్యతో పాటు సంస్కారాన్ని కూడా నేర్పించాలని అన్నారు. పిల్లలను సంస్కారవంతులుగా తీర్చిదిద్దే బాధ్యత విద్యాలయాలపై ఉందన్నారు. చదువు అంటే కేవలం ఉద్యోగం సంపాదించడమే కాదని, సమాజానికి ఉపయోగపడే మంచి వ్యక్తులుగా విద్యార్థులు ఎదగాలని సూచించారు. అభివృద్ధి అంటే భవనాలు కట్టడం మాత్రమే కాదని, ప్రకృతిని కాపాడుకునే బాధ్యత కూడా అందరిపై ఉందన్నారు.ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం.. భారతదేశమని అన్నారు వెంకయ్యనాయుడు. పిల్లలను సంస్కారవంతులుగా తీర్చిదిద్దే బాధ్యత విద్యాలయాలపై ఉందని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. సమాజానికి ఉపయోగపడే మంచి వ్యక్తులుగా విద్యార్థులు ఎదగాలని సూచించారుఈ మధ్యకాలంలో కొంతమంది నాయకులు విచ్చలవిడిగా బూతులు తిడుతున్నారని విమర్శించారు. అలాంటి వారికి ప్రజలు పోలింగ్ బూత్‌లోనే తగిన సమాధానం చెప్పాలన్నారు. రాజకీయ నాయకులకు బూతులు మాట్లాడటం ఒక ఫ్యాషన్‌లా మారిపోయిందని మండిపడ్డారు. ఎంత ఎక్కువ బూతులు మాట్లాడితే అంత పబ్లిసిటీ వస్తుందని కొందరు భావిస్తున్నారని విమర్శించారు. రాజకీయ నాయకులు అందరికీ ఆదర్శంగా ఉండాలని మాజీ ఉపరాష్ట్రపతి సూచించారు.ఈ కార్యక్రమంలో పెందుర్తి శాసనసభ్యులు కంచికల రమేశ్ బాబు, విశాఖపట్నం మేయర్ పీల శ్రీనివాస్‌లతో పాల్గొన్నారు. ఇందులో భాగంగా స్కూల్ పిల్లలతో కొంతసేపు సరదాగా మాట్లాడిన మాజీ ఉపరాష్ట్రపతి.. ఆ తర్వాత స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# అమెరికా ట్రేడ్ డీల్‌తో రైతులకు భారీ ప్రయోజనం
## భారత్ ఎగుమతిదారులకు 30ట్రిలియన్ డాలర్ల మార్కెట్

**న్యూఢిల్లీ:** భారత్-అమెరికా మధ్య కుదిరిన మధ్యంతర వాణిజ్య ఒప్పందం రూపకల్పనను కేంద్ర వాణిజ్య మంత్రి పీయూశ్ గోయల్ శనివారం ప్రశంసించారు. ఈ ఒప్పందం భారతీయ ఎగుమతిదారులకు 30 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ను అందుబాటులోకి తెస్తుందని ఆయన పేర్కొన్నారు. ఎంఎస్ఎంఈలు, రైతులు, మత్స్యకారులకు ప్రయోజనం చేకూరుస్తుందని తెలిపారు. మధ్యంతర వాణిజ్య ఒప్పందం భారత్ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని వెల్లడించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.'ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృఢ నాయకత్వంలో భారత్- అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం తుది దశకు చేరుకుంది. ఇది భారత ఎగుమతిదారులకు ప్రత్యేకించి ఎంఎస్ఎంఈలు, రైతులు, మత్స్యకారులకు 30 ట్రిలియన్ డాలర్ల మార్కెట్‌ను తెరుస్తుంది. ఎగుమతుల పెరుగుదల లక్షలాది కొత్త ఉద్యోగాలను, ముఖ్యంగా మహిళలు, యువతకు అవకాశాలను సృష్టిస్తుంది. ఈ ఒప్పందం భారత ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుంది' అని పీయూశ్ గోయల్ వెల్లడించారు.సుంకాల తగ్గింపు ఈ రంగాలకు భారీ అవకాశాలుఈ ఒప్పందం కింద అమెరికా భారత వస్తువులపై విధించే పరస్పర సుంకాలను 18 శాతానికి తగ్గించనుంది. దీని వల్ల పలు రంగాల్లో భారీ అవకాశాలు లభిస్తాయని పీయూశ్ గోయల్ తెలిపారు. వస్త్రాలు, తోలు, పాదరక్షలు, ప్లాస్టిక్, రబ్బరు ఉత్పత్తులు, సేంద్రీయ రసాయనాలు, గృహాలంకరణ వస్తువులు, చేతివృత్తుల ఉత్పత్తులు, ఎంపిక చేసిన



యంత్రాలు వంటి కీలక రంగాలలో భారీ మార్కెట్‌కు అవకాశం లభిస్తుందని కేంద్రమంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం వల్ల ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన అమెరికాలో భారత ఎగుమతులకు గణనీయమైన ప్రోత్సాహం ఇవ్వనున్నాయని పేర్కొన్నారు.కొన్ని వస్తువులపై జీరో టారిఫ్‌జెనరిక్ ఫార్మాస్యూటికల్స్, రత్నాలు, వజ్రాలు, విమాన భాగాలు వంటి విస్తృత శ్రేణి వస్తువులపై సుంకాలు సున్నాకి తగ్గుతాయని కేంద్ర మంత్రి పీయూశ్ గోయల్ చెప్పారు. ఆయా రంగాల్లో భారీగా లాభాలు వస్తాయన్నారు. దీంతో భారత ఎగుమతుల పోటీ సామర్థ్యం పెరుగుతుందని, 'మేక్ ఇన్ ఇండియా'కి బలం చేకూరుతుందని గోయల్ పేర్కొన్నారు. అలాగే సెక్షన్ 232 కింద విమాన విడిభాగాలపై మినహాయింపులు, ఆటో విడిభాగాలపై టారిఫ్ రేట్ కోటా జనరిక్ ఔషధాలపై చర్చల ద్వారా ప్రత్యేక లాభాలు భారత్? లభించనున్నాయని చెప్పారు.రైతుల ప్రయోజనాలకు పూర్తి రక్షణఅదే సమయంలో భారతీయ రైతులు, పాడిపరిశ్రమ ప్రయోజనాలను పూర్తిగా కాపాడతామని పీయూశ్ గోయల్ తెలిపారు. మొక్కజొన్న, గోధుమ, వరి, సోయా, పౌల్ట్రీ ఉత్పత్తులు, పాలు, చీజ్, ఇథనాల్, పొగాకు, కొన్ని కూరగాయలు, మాంసం వంటి వ్యవసాయ, పాల ఉత్పత్తులకు పూర్తిగా రక్షణ కల్పిస్తామని పునరుద్ఘాటించారు. రైతుల ప్రయోజనాలను కాపాడటానికి, గ్రామీణ జీవనోపాధిని నిలబెట్టే విషయంలో భారత్ నిబద్ధతను ఈ ఒప్పందం ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.భారత్-అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఖరారైనట్లు ఇరుదేశాలు ఓ సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. ఇరుదేశాలకు ప్రయోజనకరమైన ద్వైపాక్షిక వాణిజ్యఒప్పందం కోసం ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేసినట్లు ఉమ్మడి ప్రకటనలో పేర్కొన్నాయి. ఇది కీలకమైన మైలురాయిగా నిలుస్తుందని తెలిపాయి. ఈ ఒప్పందంలో భాగంగా అదనపు మార్కెట్ అవకాశాలను కల్పించడం, మరింత పటిష్టమైన 'సరఫరా' వ్యవస్థను నిర్మించడంపై దృష్టి సారించినట్లు చెప్పాయి. ఈ ఒప్పందంలో భాగంగా భారత ఉత్పత్తులపై ఉన్న 50 శాతం సుంకాన్ని 18 శాతానికి తగ్గిస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. అలాగే తమ దేశం నుంచి 500 బిలియన్ డాలర్ల విలువైన దిగుమతులకు భారత్ అంగీకరించిందని తెలిపింది.

# బీఎంసీ మేయర్ ఎన్నిక
## బీజేపీ అభ్యర్థిగా రితూ తావ్డే

**ముంబై:** బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవికి మహాయుతి కూటమి తమ అభ్యర్థిని ఖరారు చేసింది. బీజేపీ కార్పొరేటర్ రితూ తావ్డే ను తమ అభ్యర్థిగా నిర్ణయించినట్టు ఆ పార్టీ నేత అమిత్ సతమ్ ప్రకటించారు. షిండే శివసేన నేత సంజయ్ శంకర్ ఘాడి ని డిప్యూటీ మేయర్ అభ్యర్థిగా ఎంపిక చేశామని తెలిపారు.రితూ తావ్డే మూడుసార్లు కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. బీఎంసీ విద్యా కమిటీ అధ్యక్షురాలిగా కూడా పని




చేశారు. సంజయ్ శంకర్ ఘాడి 15 నెలలుగా 5వ నెంబర్ వార్డు మెంబర్‌గా ఉన్నారు. 2022లో శివసేనలో చీలిక ఏర్పడినప్పుడు ఏక్‌నాథ్ షిండే వర్గంలో చేరిన వారిలో ఆయన కూడా ఉన్నారు.బీఎంసీతో సహా అన్ని మున్సిపల్ కార్పొరేషన్లకు గత జనవరి 15న ఎన్నికలు జరుగగా, 16న ఫలితాలు వెలువడ్డాయి. 227 మంది సభ్యుల బీఎంసీకి జరిగిన ఎన్నికల్లో బీజేపీ-శివసేన కూటమి 118 స్థానాలతో మెజారిటీ కంటే నాలుగు స్థానాలు ఎక్కువగా గెలుచుకుంది. మహాయుతి కూటమిలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ) భాగస్వామిగా ఉన్నప్పటికీ ఈసారి ఎన్నికల్లో మాత్రం ఒంటరిగా పోటీ చేసి 3 సీట్లు గెలుచుకుంది. వీటితో కలిపి మహాయుతి కూటమి బలం 121కి చేరింది.కాగా, గత 25 ఏళ్లుగా బీఎంసీని ఏలిన ఉద్ధవ్ ఠాక్రే శివసేన 65 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్ 24, రాజ్ ఠాక్రే మహారాష్ట్ర నవ్‌నిర్మాణ్ సేన (ఎంఎన్ఎస్) 6 సీట్లు దక్కించుకున్నాయి. ఏఐఎంఐఎం-8, సమాజ్‌వాదీ పార్టీ-2 సీట్లు గెలుచుకున్నాయి. ఉద్ధవ్ ఠాక్రే శివసేన, ఈసారి కలిసి పోటీ చేయగా, కాంగ్రెస్, ఎన్‌సీపీ (ఎస్పీ) ఒంటరిగా పోటీ చేశాయి.

# 'హౌడీ మోదీపై నమస్తే ట్రంప్‌దే ఆధిపత్యం'-
## మధ్యంతర వాణిజ్య ఒప్పందం వేళ కాంగ్రెస్ విమర్శలు

**న్యూఢిల్లీ:** భారత్- అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదరడంపై కాంగ్రెస్ స్పందించింది. మోదీ కౌగిలింతలు, ఫోటో షూట్‌లు దేశానికి పెద్దగా ప్రయోజనం చేకూర్చలేదని విమర్శించి ంది. స్నేహితుడు ఎన్నటికీ స్నేహితుడిగా కొనసాగబోడంటూ (దోస్త్ దోస్త్ నా రహా) వ్యంగ్యాస్త్రాలు సంధించింది. హౌడీ మోదీ కంటే నమస్తే ట్రంప్‌దే పైచేయి అయ్యిందని ఎద్దేవా చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఎక్స్ పోస్ట్‌లో చేశారు.'దేశంలోని రైతుల ప్రయోజనాలకు దెబ్బతీసి యూఎస్ అన్నదాతలకు మేలు'భారత్- అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందం గురించి ఇరు దేశాలు చేసిన సంయుక్త ప్రకటనలో డీల్ వివరాలను సరిగ్గా ప్రస్తావించలేదని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఆరోపించారు. కానీ ఈ ప్రకటనతో భారత్ ఇకపై రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకోదని తెలుస్తుందన్నారు. ఒకవేళ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా గాని రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తే ఇండియా ఎగుమతులపై 25శాతం సుంకాలు తిరిగి విధించవచ్చని అమెరికా ప్రకటించిందని తెలిపారు. దేశంలోని అన్నదాతల ప్రయోజనాలను దెబ్బతీసి మరీ అమెరికన్ రైతులకు సాయం చేకూరేలా భారత్ దిగుమతులపై సుంకాలు తగ్గించనుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో అమెరికా నుంచి భారత్‌కు వార్షిక దిగుమతులు మూడు రెట్లు పెరుగు తాయని అన్నారు. దీంతో భారత వాణిజ్య మిగులు తుడిచిపెట్టుకుపోతుందని విమర్శించారు."భారత్ అమెరికాకు చేసే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), ఇతర సేవల ఎగుమతులపై ఇంకా



అనిశ్చితి కొనసాగుతుంది. దీంతో భారత ఎగుమతుల్లోని కొన్ని వస్తువులు గతంలో కన్నా ఎక్కువ టారిఫ్‌లను ఎదుర్కొంటాయి. మోదీ కౌగిలింతలు, ఫోటో షూట్?లు దేశానికి పెద్దగా ప్రయోజనం చేకూర్చలేదు. హౌడీ మోదీ కంటే నమస్తే ట్రంప్ పైచేయి సాధించారు. స్నేహితుడు ఎన్నటికీ స్నేహితుడిగానే కొనసాగబోరు. " అని జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా మోదీపై విమర్శలు గుప్పించారు.ఇరుదేశాల మధ్య ఖరారైన ట్రేడ్ డీల్ఇండియా-యూఎస్ మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరింది. అందుకు సంబంధించి ఇరు దేశాలు ఓ సంయుక్త ప్రకటనను రిలీజ్ చేశాయి. భారత ఉత్పత్తులపై ఉన్న 50 శాతం సుంకాన్ని 18 శాతానికి తగ్గిస్తున్నట్లు అమెరికా వెల్లడించింది. ఇరు దేశాలకు ప్రయోజనకరమైన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేసినట్లు ఉమ్మడి ప్రకటనలో స్పష్టం చేశాయి.అమెరికా కీలక ప్రకటనరష్యా నుంచి చమురు కొనుగో ళ్లను నిలిపివేసేందుకు భారత్ అంగీకరించిందని అమెరికా ప్రకటి ంచింది. అమెరికా నుంచి భారీగా ఇంధనం, గ్యాస్‌ను దిగుమతి చేసుకునేందుకు అంగీకరించినట్లు తెలిపింది. తమ దేశం నుంచి 500 బిలియన్ డాలర్ల విలువైన దిగుమతులకు భారత్ అంగీ కరించిందని స్పష్టం చేసింది.హర్షం వ్యక్తం చేసిన మోదీఅ గ్రరాజ్యం అమెరికా, భారత్ మధ్య ట్రేడ్ డీల్ ఖరారవ్వడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని బలోపేతం చేస్తుందని అభిప్రాయపడ్డారు. రైతులు, వ్యవస్థాపకులకు కొత్త అవకాశాలను అందిస్తుందని తెలిపారు. మహిళలు, యువతకు ఉద్యోగాలను సృష్టిస్తుందని స్పష్టం చేశారు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.భారత్, అమెరికాలకు ఇదొక శుభవార్త అని, రెండు గొప్ప దేశాల మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందానికి ఫ్రేమ్‌వర్క్‌ను ఖరారు చేశామని మోదీ వెల్లడించారు. "ఈ డీల్ దేశంలోని కష్టపడి పనిచేసే రైతులు, వ్యవస్థాపకులు, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్ ఆవిష్కర్తలు, మత్స్యకారులకు కొత్త అవకాశాలను ఇస్తుంది. ఈ ఒప్పందం మేక్ ఇన్ ఇండియా లక్ష్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది" అని మోదీ పేర్కొన్నారు.

# ఓటుకు రూ.2వేలు
## పంచేందుకు సిద్ధమైన డీఎంకే

**- బీజేపీ చీఫ్ నయినార్ నాగేంద్రన్ ఆరోపణ**

**చెన్నై:** త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటుకు రూ.2 వేల చొప్పున పంపిణీ చేసేలా నియోజకవర్గానికి డీఎంకే రూ.20కోట్లు కేటాయించిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ ఆరోపించారు. తిరునల్వేలిలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విద్య, ఉపాధి తదితర రంగాల్లో ఒకప్పుడు అగ్రగామిగా ఉన్న రాష్ట్రం ప్రస్తుతం మాదకద్రవ్యాల



మత్తులోతూలుతోందని విమర్శించారు. 2021 ఎన్నికల్లో లాగే అచరణకు సాధ్యంకాని హామీలు గుప్పించి డీఎంకే మళ్లీ అధికారంలోకి రావాలనే ఆశతో ఓటర్లకు నగదు పంపిణీ చేయనుందన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ధిపొందాలనే పొంగల్ కానుకగా ఈ ఏడాది ఒక్కొక్క రేషన్‌కార్డుకు రూ.3వేల చొప్పున నగదు పంపిణీ చేశారని ఆరోపించారు. డీఎంకే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ఇప్పటివరకు 33 లాకప్?డెత్‌లు జరిగాయని, సక్రమంగా పన్నులు చెల్లిస్తున్న ప్రజానీకానికి కనీస వసతులు కల్పించడంలో కూడా ఈ మోడెల్ ప్రభుత్వం విఫలమైందన్నారు. మదురైలో మార్చి 1న ప్రధాని నరేంద్రమోదీ పాల్గొననున్న బహిరంగ సభ మహానాడులా నిర్వహించనున్నట్లు నాగేంద్రన్ వెల్లడించారు.

# ఎంపీ పప్పూ యాదవ్ అరెస్టు తప్పుపట్టిన రాహుల్, ప్రియాంక

**పాట్నా:** పూర్ణియా పార్లమెంటు సభ్యుడు పప్పూ యాదవ్ ను పాట్నా పోలీసులు ఆయన నివాసంలో అరెస్టు చేశారు.1995 నాటి వివాదాస్పద భూముల కేసులో శుక్రవారం రాత్రి ఈ అరెస్టు జరిగింది. పాత ఐపీసీ (ప్రస్తుతం భారతీయ న్యాయ సంహిత) సెక్షన్లు 419, 420, 468, 448, 506, 120బీ కింద ఆయనపై గర్దానీబాగ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్టు పాట్నా ఎస్పీ భానుప్రతాప్ సింగ్ తెలిపారు. ప్రస్తుతం ఈ కేసు విచారణ జరుగుతోందని, షెడ్యూల్ తేదీకి కోర్టు ముందు హాజరుకావడంలో ఎంపీ విఫలమయ్యారని, దీంతో ఈ అరెస్టు జరిగిందని చెప్పారు.పప్పూయాదవ్‌కు వైద్య సదుపాయాలు కల్పించడంతో పాటు, ఒక కేర్‌టేకర్‌ను కూడా అనుమతించినట్టు సింగ్ తెలిపారు. వైద్య పరీక్షల అనంతరం కోర్టు ముందు హాజరుపరుస్తామని చెప్పారు. ఆరుసార్లు ఎంపీగా ఉన్న రాజేష్ రంజన్ అలియాస్ పప్పూ యాదవ్ స్వతంత్ర అభ్యర్థిగా 2024 లోక్‌సభ ఎన్నికల్లో పూర్ణియా నియోజకవర్గం నుంచి గెలుపొందారు.రాహుల్, ప్రియాంక ఖండనపప్పూయాదవ్



అరెస్టును లోక్‌సభలో కాంగ్రెస్ విపక్ష నేత రాహుల్ గాంధీ, ఆయన సోదరి, పార్లమెంటు సభ్యురాలు ప్రియాంక గాంధీ వాద్రా ఖండించారు. నితీశ్ కుమార్ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. న్యాయం కోసం నిలబడే పప్పూ యాదవ్‌ను రాజకీయ కక్షతోనే అరెస్టు చేసినట్టు రాహుల్ ఆరోపించారు. నీట్ అభ్యర్థిని అనుమానాస్పద మృతిపై న్యాయం అడిగినందుకే ఆయన అరెస్టు జరిగిందన్నారు. జవాబుదారీ తనాన్ని ప్రశ్నించిన వాళ్ల గొంతు నొక్కుతున్నారని, భయపెడుతు న్నారని ఆరోపించారు. పప్పూ యాదవ్ అరెస్టును ప్రియాంక గాంధీ ఖండించారు. అన్యాయం, అణచివేతలకు పాల్పడటమే బీజేపీ, భాగస్వామ్య పార్టీల ఎజెండాగా మారిందన్నారు.కాగా, నీట్ అభ్యర్థిని మరణంతో పప్పూ యాదవ్ తరచు జహనాబాద్ వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించేవారు. పోలీసు విచారణను కూడా ఆయన బహిరంగంగానే ప్రశ్నించేవారు. తొలుత ఈ కేసుపై బీహార్ పోలీసులు 'సిట్'ను ఏర్పాటు చేశారు. అయితే కేసు అపరిష్కృతంగానే మిగిలిపోవడంతో సీబీఐకి బదిలీ చేశారు. అయితే సీబీఐ ఇంతవరకూ ఈ కేసుపై లాంఛనంగా ఎలాంటి దర్యాప్తు చేపట్టలేదు.

# నడి సముద్రంలో చమురు స్మగ్లింగ్ ముఠా
## ఆటకట్టు మూడు నౌకలు స్వాధీనం

**ముంబై:** నడి సముద్రం చమురు అక్రమరవాణా చేస్తున్న అంతర్జాతీయ స్మగ్లింపు ముఠాను భారత కోస్ట్ గార్డ్ సిబ్బంది సమర్ధవంతంగా అడ్డుకున్నారు. మూడు నౌకలను అదుపులోకి తీసున్నట్టు తీర ప్రాంత భద్రతా అధికారులు శనివారంనాడు ఒక ప్రకటనలో తెలిపారు. ముంబైకి 100 నాటికల్ మైళ్ల దూరంలో ఈనెల 5-6 తేదీల్లో ఈ ఆపరేషన్ నిర్వహించినట్టు చెప్పారు.



అధికారుల సమాచారం ప్రకారం, భారత ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్‌లో అనుమానాస్పద కదలికను గుర్తించిన కోస్ట్ గార్డ్ సిబ్బంది ఓడల రాకపోకలపై నిఘా ఉంచారు. ఈ క్రమంలో మూడు నౌకలను అడ్డుకుని తనిఖీలు నిర్వహించడంతో చమురు స్మగ్లింగ్ వ్యవహారం బయటపడింది. ప్రస్తుతం ఘర్షణలు జరుగుతున్న దేశాల నుంచి తక్కువ ధరకు చమురు సేకరించి అక్రమంగా రవాణా చేస్తున్నట్టు గుర్తించారు. అంతర్జాతీయ జలాల్లో నుంచి మోటార్ ట్యాంకర్ ద్వారా చమురును తరలిస్తున్నారని, తద్వారా భారత్ తదితర తీరప్రాంత రాష్ట్రాలకు కస్టమ్స్ సుంకాలను ఎగగొడుతున్నారని అధికారులు తెలిపారు.వివిధ దేశాల్లోని హ్యాండర్ల నెట్‌వర్క్ ద్వారా ఈ ముఠా స్మగ్లింగ్ జరుపుతోందని, ఎవరికీ పట్టుబడకుండా తరచు ఓడల గుర్తింపులను మారుస్తోందని అధికారులు చెప్పారు. కాగా, పట్టుబడిన మూడు నౌకలను తదుపరి విచారణ కోసం ముంబైకి తరలిస్తున్నారు. లీగల్ చర్యల కోసం ఇండియన్ కస్టమ్స్, ఇతర దర్యాప్తు ఏజెన్సీలకు అప్పగించనున్నారు. ఈ నౌకల యజమానులు విదేశాల్లో ఉన్నట్టు అధికారులు చెప్పారు.

# ఇస్లామాబాద్ పేలుడుపై పాకిస్థాన్
## కారుకూతలు- గట్టిగా కౌంటర్ ఇచ్చిన భారత్

**న్యూఢిల్లీ:**ఇస్లామాబాద్‌లోని మసీదు సమీపంలో జరిగిన ఆత్మహుతి దాడి ఘటనపై పాకిస్థాన్ కారుకూతలు కూసింది. ఈ ఆరోపణలపై భారత్ సైతం అదే స్థాయిలో స్పందించింది. పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలను భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) తిప్పికొట్టింది. వారి దేశంలోని అంతర్గత సమస్యలను పరిష్కరిం చుకోలేక భారత్‌పై నెపం నెట్టడం పసలేని చర్యగా అభివర్ణించింది. ఇలాంటి ఆరోపణలు అర్థరహితమని పేర్కొంది. ఈ మేరకు ఒక ప్రకటనను విడుదల చేసింది."ఇస్లామాబాద్‌లోని మసీదు వద్ద జరిగిన బాంబు దాడి ఖండించదగినది. ఈ ఘటనలో జరిగిన ప్రాణ నష్టానికి భారత్ ప్రగాఢ సంతాపం తెలియజేస్తోంది. పాకిస్థాన్‌ను పీడిస్తున్న సమస్యలను పరిష్కరించుకోకుండా, తమ స్వయంకృత అపరాధాలకు ఇతరులను నిందిస్తూ భ్రమల్లో బతకడం దురదృష్టకరం. పాక్ చేస్తున్న ఇలాంటి ఆరోపణలను భారత్ ఖండిస్తోంది. ఇవి ఎంత ఆధారరహితమైనవో, అంత అర్థరహితమైనవి కూడా" అని విదేశాంగ శాఖ పేర్కొంది.ఇంతకీ




పాకిస్థాన్ ఏమన్నదంటేఇ స్లామాబాద్‌లో జరిగిన బాంబు పేలుడు ఘటన అనంతరం పాకిస్థాన్ ప్రభుత్వం భారత్‌పై తీవ్రమైన ఆరోపణలు చేసింది. ఈ దాడిని భారత్ ప్రేరేపించిందని ఆరోపిస్తూ ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆత్మాహుతి దాడి వెనుక భారత్ పాత్ర ఉందని ఆయన ఆరోపించారు. అలాగే, ఈ దాడికి అఫ్గానిస్థాన్‌తో సంబంధాలు ఉన్నాయని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరో ఆరోపణ చేశారు. దాడిలో పాల్గొన్న వ్యక్తి అఫ్గానిస్థాన్‌లో తాజా లఉన్నాయంటూ ఆరోపించారు. అంతేకాదు, దీనికి పాకిస్థాన్ గట్టిగా బదులిస్తుందని కూడా హెచ్చరించారు.తీవ్రంగా ఖండించిన అఫ్గాన్అయితే ఈ ఆరోపణలను తాలిబన్ ప్రభుత్వం తీవ్రంగా తోసిపుచ్చింది. తగిన ఆధారాలు లేకుండా అనాలోచితంగా చేస్తున్న ఆరోపణలుగా అఫ్గాన్ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఎనాయతుల్లా ఖ్వారాజ్మీ పేర్కొన్నారు. గతంలో జరిగిన దాడులకు కూడా ఇలాగే ఆధారాలు లేకుండా అఫ్గానిస్థాన్‌ను నిందించారని ఆయన గుర్తు చేశారు. దాడి జరిగిన వెంటనే బయటి దేశాల హస్తం ఉందని వేలెత్తి చూపే పాక్ అధికారులు, అది జరగకముందే ఎందుకు అడ్డుకోలేకపోతున్నారని ప్రశ్నించారు.

# న్యాయం కోరిన పప్పు యాదవ్
## అరెస్ట్ రాజకీయ ప్రతీకారమే

**బిహార్ :**బిహార్‌లోని పట్నాలో నీట్ పరీక్షకు సిద్ధమవుతున్న ఓ విద్యార్థిని అనుమానాస్పద మృతి వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపుతోంది. ఆ కేసులో న్యాయం కోరుతూ స్వరం వినిపించిన పూర్ణియా ఎంపీ పప్పు యాదవ్ అరెస్టు కావడం రాజకీయ ప్రతీకార చర్యేనని లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచిన వారిని భయపెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని



విమర్శించారు.రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదిక ఎక్స్?లో స్పందిస్తూ, "కుమార్తెకు న్యాయం చేయాలని గళమెత్తిన ఎంపీ పప్పు యాదవ్‌ను అరెస్ట్ చేయడం పూర్తిగా రాజకీయ కక్షసాధింపు. బాధ్యత కోరే ప్రతి స్వరాన్ని అణిచివేయాలనే ప్రయత్నం ఇది. ఇది రాజకీయ విషయం కాదు. బిహార్ కుమార్తెల గౌరవం, భద్రతకు సంబంధించిన ప్రశ్న" అని పేర్కొన్నారు.

TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

## ఊరెళ్తున్నారా? - ఇంట్లో ఈ పనులు చేసి వెళ్లడం తప్పనిసరి






పండగ కదా, ఊరెళ్లి తీరాల్సిందే. కాకపోతే తిరిగొచ్చాక ఇంటి తలుపు తెరిస్తే అంతా గజిగజి. చిన్న తప్పిదాలు పెద్ద ప్రమాదాలకు కారణమవుతాయి కూడా. ఆ పరిస్థితి రాకూడదంటే కొన్ని జాగ్రత్తలు పాటించాలంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!సమాచారం గోప్యంగా : ఏదైనా సొంత ఊరు, కొత్త ప్రదేశాలు, ఫ్యామిలీ ట్రిప్ ఇలా ఎక్కడికెళ్లినా సోషల్ మీడియాల్లో అప్?లోడ్ చేస్తున్నాం. దీనివల్ల ఇంట్లో ఎవరూ లేరనే సంకేతం బయటకు వెళుతుంది. కాబట్టి, మీ వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంచడం మంచిదివిలువైన వస్తువులు : ఊరెళ్లినప్పుడు కొన్ని అనుకొని కారణాల వల్ల ఒక రోజు ఆలస్యమవుతుంది. కాబట్టి, ఇంట్లోని నగదు, బంగారం బ్యాంకులోనో, నమ్మకమైన వారి దగ్గరో ఉంచడం మేలు.అన్?ప్లగ్ చేయడం : ఇంట్లో ఎవరూ లేని సమయంలో విద్యుదాఘాత ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అలా కాకుండా ఉండాలంటే, బయటకు వెళ్లే ముందు టీవీలు, కంప్యూటర్లు, ఇతర విద్యుత్తు ఉపకరణాలను అన్?ప్లగ్ చేయాలి. అవసరమైతే మైక్రో సర్క్యూట్ బ్రేకర్ (మినియేచర్ సర్క్యూట్ బ్రేకర్) వేయించుకోవడం మంచిది. ఇది విద్యుత్తు ఓవర్?లోడ్ లేదా షార్ట్ సర్క్యూట్ కాకుండా నియంత్రిస్తుంది.నలుగురిలో అందంగా కనిపించాలనుకుంటున్నారా? – ఈ ఫ్యాషన్ రూల్స్ పాటిస్తే చాలు!వాటిపై ఫోకస్ : సీసీ కెమెరాలు మెయిన్ డోర్, గేటు వైపు ఫోకస్ చేయాలి. మొబైల్ నోటిఫికేషన్స్? ఆన్?లో ఉంచాలి. అలాగే, వాటర్ ట్యాంక్ మోటార్ ఆఫ్ చేయడం, గ్యాస్ సిలిండర్ నాబ్ పూర్తిగా మూసేయాలి.

గమనిస్తూ ఉండమని : ఇంటికి రోజూ వచ్చేవారు అంటే పాలు, కూరగాయలు, వార్తాపత్రికలు అందించే వారికి, ఇరుగుపొరుగు వారిని మీ ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పండి. మీ ఇంటి వద్ద ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే మీకు వెంటనే సమాచారం ఇవ్వమని సూచించండి. అలాగే, మీరు ఊరికి వెళ్లేటప్పుడు పోలీసులకు కూడా సమాచారం ఇవ్వండి.కిటికీలు మూసివేయడం : అలంకరణ, ఫర్నిచర్ వస్తువులపై వస్త్రం లేదా వార్తాపత్రికలు కప్పండి. అలాగే దుమ్ము, ధూళి, కీటకాలు లోపలకు రాకుండా కిటికీలన్నీ మూసివేయాలి. వంట గదిలో కిటికీలు తెరిచి ఉంచితే పురుగులు లేదా కీటకాలు చేరి పదార్థాలను కలుషితం చేస్తాయి.బయటపడేయాలి : మీరు ఊరికి వెళ్లే ముందు ఇంట్లోని చెత్తబుట్టను ఖాళీ చేయండి. పాడయ్యే పండ్లు, కూరగాయలు, మిగిలిపోయిన ఆహార పదార్థాలను బయట పడేయాలి. అలాగే, ఫ్రిడ్జ్?లో పాడయ్యే ఆహార పదార్థాలుంటే తీసేయాలి. ఒకవేళ నిల్వ ఉంచినట్లయితే అవి దుర్వాసన వస్తాయి. సోఫా, ఇతర ప్రాంతాల్లో నాఫ్తలిన్ గోళీలు ఉంచినట్లయితే చెడు వాసన రాదు.మొక్కలు, పెంపుడు జంతువులు : మీ ఇంటి ఆవరణలో మొక్కలుంటే రెండు రోజులకోసారి నీరు పోసేలా ఎవరికైనా చెప్పండి. లేకపోతే నీరు నిల్వ ఉండే బాటిల్ పద్ధతి ఉపయోగించడం మంచిది. అలాగే, పెంపుడు జంతువులుంటే బాధ్యతగా చూసుకునే వ్యక్తికి అప్పగించాలితిరిగి వచ్చాక : ప్రయాణం చేసి వచ్చాక ఎక్కడ పడితే అక్కడ బ్యాగ్?లు పడేయకండి. ఇల్లంతా ఒకేసారి సర్దడం కంటే గదుల వారీగా శుభ్రం చేయడం మేలు. ఫ్రిడ్జ్?లో తాజా పండ్లు, కూరగాయలు పెట్టే ముందు ఒకసారి శుభ్రం చేయడం మంచిది.

## ఇంటి ఆరోగ్యానికి 'పంచ సూత్రాలు' – ఇవి పాటిస్తే చాలా స్పీడ్‌గా ఇల్లంతా క్లీన్!



: మరి కొన్ని రోజుల్లో కొత్త ఏడాది వస్తుంది. దీంతో ఇల్లంతా శుభ్రం చేద్దాం, కొత్తగా అలంకరిద్దాం అనుకుంటాం. కానీ, ఇంట్లో పేరుకుపోయిన పిల్లల వస్తువులు పాత సామాన్లు, దుస్తుల్నీ తీయడానికి ఓ పట్టాన మనసు రాదు. ఎలాగో గుండె దిటవు చేసుకుని తీద్దాం అనుకున్నా, ఎక్కడ మొదలుపెట్టాలో అర్థం కాదు. ఇలాంటప్పుడు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం!

పిల్లలు పుట్టినప్పటి నుంచి వాళ్లకోసం రకరకాల దుస్తులు, ఆట వస్తువులు, బొమ్మలు, పుస్తకాలు, ఫర్నిచర్ కొంటుంటాం. వీటితో ఇల్లు సగం వాటితోనే నిండిపోతుంది. అంతేకాకుండా, మన జ్ఞాపకాలు, చిన్ననాటి పుస్తకాల నుంచి స్నేహితులు ఇచ్చిన కానుకలు, పెళ్లయిన కొత్తల్లో శ్రీవారు ప్రేమతో కొనిచ్చినవీ నాన్న తెచ్చినవీ, అమ్మ అల్లినవీ.. ఇలా కబోర్డులన్నీ తెరచి చూడాలే కానీ మన ఇల్లే ఓ చిన్నపాటి మ్యూజియం. ఇవి చాలవన్నట్లు.. నిత్యం కొత్తగా వస్తోన్న గృహోపకరణాలతో పాతవి కొన్ని ఆటకెక్కుతాయి. మరికొన్ని స్టోర్ రూం, షెల్ఫుల్లోకి చేరతాయి. అలాగని, ఏ వస్తువులను పారేయలేం. దీంతో ఇల్లు సర్దడం వాయిదా వేస్తుంటాం. ఫలితంగా, ఇల్లంతా సామాన్లతో నిండి, గందరగోళంగా అనిపిస్తుంది. ఈ క్రమంలో, ఆ పాత సామాన్ల నిండా దుమ్మూధూళీ చేరి లేనిపోని అనారోగ్య సమస్యలు వస్తాయి.

ఎప్పటికప్పుడు : వాస్తవానికి, ఇలా పాతవాటిని దాచడం ఒక రకమైన మానసిక వ్యాధే అంటున్నారు నిపుణులు. ఇది ముదిరితే మరింత కష్టమని చెబుతున్నారు. ఎందుకంటే, జ్ఞాపకాలు మనలో ఉండాలి కానీ వాటితోనే ఇంటిని నింపేయకూడదని పేర్కొంటున్నారు. కాబట్టి, కాసేపు గుండె రాయి చేసుకుని వాటిమీద మమకారం చంపుకొని పేరుకుంటోన్న వస్తువుల్ని ఎప్పటికప్పుడు తీసేయాలని సూచిస్తున్నారు. దానికిదే మంచి సమయమని సలహా ఇస్తున్నారు. అయితే ఎక్కడ మొదలెట్టాలి, వాటిని ఎలా పంచివ్వాలి అన్నదే సమస్య అని తెలియజేస్తున్నారు అందుకే, పంచ సూత్రాల్ని అనుసరించేయాలని సలహా ఇస్తున్నారు.మీ పిల్లలకు "ఫస్ట్ ఎయిడ్" తెలుసా? – ఇలా నేర్పించాలంటున్న నిపుణులు!

ఎలా ప్రారంభించాలి? :ట్రైమ్ సెట్ చేసుకోండి : మనలో చాలామంది చేద్దాంలే అనుకుంటూ వాయిదా వేసేవాళ్లే ఎక్కువ. అందుకే ఈ పాతవి తీసేయడానికి రోజుకి 5 నుంచి 10 నిమిషాలు పెట్టుకోవాలంటున్నారు నిపుణులు. ఇదో అలవాటుగా మారుతుందని చెబుతున్నారు.

స్నో బాల్ పద్ధతి : ముందు ఒక్క వస్తువుతో ప్రారంభించండి. అలాంటి వస్తువులు ఇంకేం ఉన్నాయా అని చూడండి. మెల్లగా దీన్ని ఓ ఉద్యమంలా ప్రారంభించాలని తెలియజేస్తున్నారు.

5-5-5 ఫార్ములాతో: ఇంట్లోని అయిదు డ్రాలు లేదా అల్మరాల్ని ఎంపిక చేసుకోండి. అందుకు, 5 రోజులు కేటాయించండి. అయిదేసి వస్తువులు చొప్పు తీసేయాలని పేర్కొంటున్నారు.

2-2-2 సూత్రంతో: రోజు రెండు వస్తువులు పారేయండి. రెండు వస్తువులు దానం చేయండి. మరో రెండు వస్తువులు మళ్లీ వాడండి. దుస్తుల్లాంటివి తీసేయాలి అనుకున్నప్పుడు ఈ ట్రిక్ పాటించాలని సూచిస్తున్నారు.కనిపించేవి: ఇంట్లో వస్తువులు తీసేటప్పుడు ముందు డ్రెస్సింగ్ టేబుల్, టీవీ షెల్ఫులు, కిచెన్ గట్టుమీదా.. ఇలా బయటకు కనిపించేవన్నీ తీసేయండి. ఇలా చేస్తే, కొన్నిరోజుల్లోనే ఇల్లంతా క్లీన్ అండ్ గ్రీన్ అవుతుందంటున్నారు.

వుట్ బాక్స్ : ఇంట్లో ఉన్న ప్రతి గదిలో నాలుగు బాక్సులు పెట్టుకోండి. వాటి మీద స్థానభ్రంశం, విరాళం, చెత్త, తెలిసిన వాళ్లకివ్వడం అని రాయండి. వాటిలో, అస్సలు పనికిరావు అనుకున్న పాత్రలు, దుస్తులు, సౌందర్య ఉత్పత్తులు ట్రాష్?లోచెత్త, విరాళం, తెలిసిన వాళ్లకివ్వడం, స్థానభ్రంశం అని రాయండి. అంటే, అస్సలు పనికిరావు అనుకున్న దుస్తులు, సౌందర్య ఉత్పత్తులు, పాత్రలు ట్రాష్‌లో వేసేయండి. బాగున్నాయి కానీ వాడటం లేదు అనుకున్నవి ఏ మాత్రం ఆలోచించకుండా తెలిసినవాళ్లకో లేదంటే విరాళం బాక్సులో వేసి ఏ ఆశ్రమానికో స్వచ్ఛంద సంస్థలకో ఇవ్వామంటున్నారు నిపుణులు. కొన్ని వస్తువులు ఉంటాయి. వాటిని ఎవరికీ ఇవ్వలేం, పారేయలేం. అలాంటి వాటిల్లో పుస్తకాల మీదున్న మమకారంతో చిన్నప్పటి నోట్సుల నుంచి దాచి ఉంచుతాం. అలాగే, ఒకప్పటి వాల్?క్లాక్, పేజర్, కెమెరా, టేప్‌రికార్డర్ వంటివీ ఉంటాయి. ఇవన్నీ ఎవరికీ పనికి రావు. ఇలాంటి వస్తువులు సేకరించే వాళ్లకు ఇవ్వామని సలహా ఇస్తున్నారు. పింగాణీ, గాజు వస్తువులు ఎక్కడ పగులుతాయో అన్న భయంతో దాచిపెడుతుంటాం. ఎన్నాళ్లని అలా, తీసి వాడటం మొదలుపెట్టాంటున్నారు నిపుణులు. లేదంటే, అవి ఎప్పటికీ అల్మరాల్లో మిగిలిపోతాయని తెలియజేస్తున్నారు.

80/20 : కిచెన్, దుస్తులు ఉపకరణాల్లో 20 శాతం మాత్రమే వాడుతుంటాం. మిగిలినవి వాటిని ఎప్పుడోగానీ వాడం. అలాంటివన్నీ తీసేస్తే ఇల్లు విశాలంగా కనిపిస్తుంది, మనసుకీ ప్రశాంతంగా ఉంటుందంటున్నారు నిపుణులు. ఫోన్ యాప్స్‌కీ కూడా ఈ సూత్రం వర్తిస్తుందని పేర్కొంటున్నారు.తీసేయండి : సొరుగుల్లో (ఐతీఘషవతీ) పేరుకున్నవన్నీ తీసేయాలి అని పెట్టుకోండి. ఓసారి బయటకు తీసి, వాటినో ప్లాస్టిక్ డబ్బాలో వేసి కనిపించేలా పెట్టండి. వాటిలో మూడునెలల్లో వాడినవే డ్రాలో పెట్టి మిగిలినవన్నీ నిర్మొహమాటంగా తీసేయాలని సూచిస్తున్నారు.రివర్స్ హ్యాంగర్ ట్రిక్ : వార్డ్‌రోబ్‌లో వేలాడదీసినవన్నీ హ్యాంగర్ గోడవైపు తిప్పి పెట్టండి. వాడినది ముందువైపునకు ఉంచాలంటున్నారు నిపుణులు. 6 నెలల తర్వాత మీరు ఎన్ని వాడుతున్నారో తెలిసిపోతుందని చెబుతున్నారు. ఈలోగా అస్సలు తీయనివి ఉంటే ఏమాత్రం ఆలోచించకుండా తీసేయాలని సలహా ఇస్తున్నారు.వాడేయండి : ఈ క్రమంలో కొనుకున్నవన్నీ వాడేయాలి అన్న నియమాన్ని ముందే పెట్టుకోండి. అవి అయ్యేవరకూ వేరేవి కొనవద్దంటున్నారు నిపుణులు. సౌందర్య ఉత్పత్తులకి ఈ సూత్రం చక్కగా సరిపోతుందని చెబుతున్నారు.

## పెనుశిల లక్ష్మీ నరసింహస్వామి- ఒక్కసారి దర్శిస్తే కుటుంబ కలహాలు, ఏలినాటి శని దోషాలు తొలిగిపోతాయ్!





శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వెలసిన పుణ్య క్షేత్రాలు నవ నరసింహ క్షేత్రాలుగా విరాజిల్లుతున్నాయి. నవ నారసింహ క్షేత్రాల్లో నృసింహుడు స్వయంభువుగా వెలసి ఉండడం వల్ల ఈ క్షేత్రాలు అత్యంత మహిమాన్వితమైన క్షేత్రాలుగా ఖ్యాతి పొందాయి. ఈ క్రమంలో పెంచలకోన గ్రామంలో వెలసిన పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం నవ నారసింహ క్షేత్రాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. ఈ క్షేత్రంలో నరసింహ స్వామి చెంచులక్ష్మి సమేతుడై వెలసి ఉండడం విశేషం. ఈ కథనంలో శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్ర విశేషాలు తెలుసుకుందాం.పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం ఎక్కడుంది? పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రం నెల్లూరు నగరం నుంచి 80 కిలోమీటర్ల దూరంలో వెలసి ఉంది. శకుంతల దుష్యంతుల పుత్రుడు భరతుడు తన బాల్యంలో ఈ ప్రాంతంలో సంచరించాడని ప్రతీతి. భరతుడు ఈ ప్రాంతంలోనే పుట్టి పెరిగాడని, అతనిని పెంచిన కణ్వమహర్షి ఈ ప్రాంతంలో తపస్సు ఆచరించారని అంటారు. కణ్వ మహర్షి ఆశ్రమం పక్కనే వున్న ఏరును కణ్వలేరుగా పిలిచేవారని కాలక్రమేణా అది కండలేరుగా మారినట్లు ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. పెంచలకోనలో కండలేరు అతి పెద్ద జలాశయం.స్థల పురాణంనారసింహ పురాణం ప్రకారం, కృత యుగంలో హిరణ్యకశ్యపుని సంహరించిన తరువాత నరసింహ స్వామి అనేక ప్రాంతాల్లో సంచరించాడు. తన పయనంలో నరసింహ స్వామి సేదతీరిన ప్రదేశాలు నవ నరసింహ క్షేత్రాలుగా ప్రసిద్ధి చెందాయి. ఈ క్రమంలో నరసింహ స్వామి శేషాచలం కొండల్లో ఉగ్ర రూపంలో గర్జిస్తూ సంచరిస్తుండగా ఆయనకు చెంచు రాజు కుమార్తె చెంచులక్ష్మి తారసపడింది. స్వామి ఉగ్రరూపం చూసి చెంచులక్ష్మి చెలికత్తెలు పారిపోగా చెంచులక్ష్మి మాత్రం ధైర్యంగా నిలబడి ఉండటాన్ని చూసిన స్వామి ఆమె ధైర్యానికి ముగుదై ఉగ్రరూపాన్ని విడిచి శాంతించాడంట! తరువాత నరసింహ స్వామి చెంచు రాజుకు కప్పం చెల్లించి చెంచులక్ష్మిని వివాహమాడాడని, ఆమెను పెనవేసుకుని ఇక్కడే శిలారూపంలో వెలిశాడని అంటారు. అందుకే ఇక్కడ స్వామిని లక్ష్మీనరసింహస్వామిగా కొలుస్తారు.

మరో కథనంపెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రానికి సంబంధించిన మరో కథనం కూడా ప్రచారంలో ఉంది. పెంచలకోనకు ఆరు కిలోమీటర్ల దూరంలో గోనుపల్లికి చెందిన ఒక బోయ గొర్రెల కాపరి గొర్రెలు తీసుకుని పెంచలకోన అడవిలోకి వెళ్లాడు. ఆ సమయంలో నరసింహ స్వామి వృద్ధుని రూపంలో బోయ కాపరికి కనిపించి ఇలా అన్నారట. 'నరసింహ స్వామి శిలా రూపంలో ఇక్కడ వెలసి ఉన్నారు. ఈ విషయం గ్రామంలోని ప్రజలకు తెలిపి ఇక్కడ ఆలయం నిర్మించాలని చెప్పు' అని అన్నారట. అయితే స్వామి గొర్రెల కాపరిని అక్కడ నుంచి వెనుదిరిగి చూడకుండా వెళ్లాలని ఆదేశించగా కాపరి ముందు సరేనని కొంత దూరం వెళ్ళిన తరువాత వెనుతిరిగి చూడడంతో స్వామి శిలగా మారినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామప్రజలు స్వామి వారికి ఆలయం నిర్మించి పూజా కార్యక్రమాలు నిర్వహించడం ప్రారంభించారు. 1959లో ఈ దేవస్థానం దేవాదాయ శాఖ ఆధీనంలోకి వచ్చింది. అప్పటి నుంచి పెంచలకోన దినదినాభివృద్ధి చెందసాగింది.

ఆలయ విశేషాలుచుట్టూ జలపాతాలు, దట్టమైన అడవి ప్రకృతి దృశ్యాలతో, ఎత్తైన కొండకోనల్లో, ప్రశాంత వాతావరణంలో కొలువైన క్షేత్రం పెంచలకోన. మామూలు రోజుల్లో అయితే చీమ చిటుక్కుమన్నా వినిపిస్తుందేమో అన్న ప్రశాంతంగా ఉంటుంది. అదే వేసవి కాలం అయితే భక్తులతో కిక్కిరిసిపోతుంది. సుమారు 800 సంవత్సరాల చరిత్ర కలిగినదిగా భావిస్తున్న పెంచలకోన క్షేత్రంలో గర్భాలయంలో స్వామి ఏకశిలా విగ్రహంలో చెంచులక్ష్మి సమేతంగా వెలసి ఉంటాడు. ఆదిలక్ష్మి అమ్మవారి ఆలయఆలయ ప్రాంగణంలో ఉన్న ఆదిలక్ష్మి అమ్మవారి ఆలయానికి దగ్గరలో సంతానలక్ష్మి వటవృక్షం ఉంది. సంతానం లేని వారు ఈ చెట్టుకు చీర కొంగుతో ఊయల కడితే తప్పకుండా సంతానం కలుగుతుందని భక్తుల విశ్వాసం.పవిత్ర తీర్థాలుపెంచలకోన క్షేత్రంలో సప్త తీర్థాలు కొలువుదీరి ఉన్నాయి. కొండమీద నుంచి దిగువన ఉన్న కోనకు చేరుకునే వరకు ఏడు నీటి గుండాలు ప్రవహిస్తుంటాయి. ఈ గుండాల్లో స్నానమాచరిస్తే అన్ని దోషాలు పోయి పరిపూర్ణమైన ఆరోగ్యం సిద్ధిస్తుందని భక్తుల నమ్మకం. పెంచలకోన జలపాతంపెంచలకోన పరిసరాల్లో పెంచలకోన జలపాతం కలదు. ఈ క్షేత్రానికి వచ్చిన భక్తులు ఈ జలపాతాన్ని కూడా సందర్శిస్తుంటారు. ఈ ప్రాంతం ప్రతి శని, ఆది వారాల్లో సందడిగా ఉంటుంది. ఈ జలపాతం హోరు చాలా దూరం వరకు వినిపిస్తూ ఉండడం విశేషం.విజయేశ్వరీ దేవి ఆశ్రమంపెంచలకోనలో మాత విజయేశ్వరీ దేవి స్థాపించిన "విజయేశ్వరీ దేవి ఆశ్రమం" ఉంది. మాత విజయేశ్వరీ దేవి ఆమె ఇక్కడ 40 సంవత్సరాల నుంచి తపస్సు ఆచరిస్తూ స్వామి సన్నిధిలో ఉంది.బ్రహ్మోత్సవాలుపెంచలకోన క్షేత్రంలో ప్రతి సంవత్సరం వేసవి కాలంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా చుట్టు పక్కల గ్రామాల నుంచే కాకుండా తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారుఎలా చేరుకోవాలి?పెంచలకోనకు చేరుకునేందుకు ఆంధ్రప్రదేశ్?లోని అనేక ప్రాంతాల నుంచి బస్సులు ఉన్నాయి. జిల్లా కేంద్రమైన నెల్లూరు నుంచి ప్రతి గంటకు ఒక బస్సు ఉంది. అలాగే ఇతర జిల్లా ప్రధాన కేంద్రాల నుంచి మెరుగైన రవాణా సదుపాయాలున్నాయి. శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామిని ఒక్కసారి దర్శించి పూజిస్తే కుటుంబ కలహాలు, కోర్టు వ్యవహారాలు, ఏలినాటి శని దోషాలు వంటివి తొలగిపోతాయని విశ్వాసం. ఓం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామినే నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంత వరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

## తిరుమల శంఖనిధి, పద్మనిధి- ఒక్కసారి దర్శిస్తే ధనధాన్యాలు, ఆస్తిపాస్తులు వృద్ధిచెందడం ఖాయం!



కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడు వెలసిన తిరుమల భూలోక వైకుంఠంగా ఖ్యాతి చెందింది. ఏడాది మొత్తం నిత్యకల్యాణం, పచ్చతోరణంగా భాసిల్లే తిరుమల ఆలయంలోని ఆనంద నిలయంలో వెలసిన శ్రీనివాసుడు అత్యంత సంపన్నుడు. ప్రపంచంలోనే అత్యంత సంపన్నమైన దేవాలయంగా తిరుమల ప్రసిద్ధి చెందింది. తిరుమల వెంకన్నకు ప్రతిరోజూ కోట్లాది రూపాయల ఆదాయం లభిస్తుంది.ఇక ప్రాచీన కాలం నుంచి రాజులు, సంస్థానాధీశులు, భక్తులు సమర్పించిన అమూల్యమైన ఆభరణాలు, వెలకట్టలేని రత్నమాణిక్యాలతో పాటు అపారమైన భూ, గో సంపదకు అధిపతి వేంకటేశ్వరస్వామి. మరి ఆ శ్రీనివాసుని సంపదను నిత్యం రక్షించే వారు కూడా స్వామివారి చెంతనే ఉంటారు. వారు ఎవరు? వారి పేర్లేమిటి? తదితర వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

శంఖనిధి, పద్మనిధితరతరాలుగా, యుగయుగాలుగా శ్రీనివాసుని సంపదను కాపాడే దేవతలు శంఖనిధి, పద్మనిధి. మరి తిరుమలలో శంఖనిధి, పద్మనిధి విగ్రహాలు ఎక్కడున్నాయో తెలుసా! తిరుమలలో శంఖనిధి, పద్మనిధి విగ్రహాలు ఎక్కడున్నాయో తెలుసుకునే ముందు అసలు శంఖనిధి, పద్మనిధి ఎవరో తెలుసుకుందాం.

ఎవరీ శంఖనిధి, పద్మనిధులుశంఖనిధి, పద్మనిధి కుబేరుని అష్టనిధుల్లోని ప్రధానమైన నిధి దేవతలు. వీరు ధనానికి, ఐశ్వర్యానికి అధిపతులు. తిరుమల శ్రీవారి ఆలయంలో, స్వామివారి సంపదను, అపారమైన నిధులను సంరక్షిస్తూ, ప్రధాన ద్వారం వద్ద కావలి కాస్తూ ఉంటారని నమ్ముతారు.శ్రీహరి సంపద రక్షకులుశంఖనిధి, పద్మనిధులు శ్రీ వేంకటేశ్వరస్వామివారి సంపదలను, నవనిధులను రక్షించే దేవతలు. ఇందులో ఎడమవైపు అంటే దక్షిణ దిక్కున ఉన్న రక్షక దేవత పేరు శంఖనిధి. అలాగే కుడిపక్కన అంటే ఉత్తర దిక్కున ఉన్న రక్షక దేవత పేరు పద్మనిధి. శంఖనిధి రెండు చేతుల్లో రెండు శంఖాలు ధరించి ఉంటారు. పద్మనిధి రెండు చేతుల్లో రెండు పద్మాలు ఉంటాయి.

శ్రీవారి ఆలయంలో వీరి స్థానం ఎక్కడ?తిరుమల శ్రీవారి ఆలయ మహాద్వారానికి ఇరుపక్కల ద్వారపాలకుల వలె సుమారు రెండడుగుల ఎత్తు పంచలోహ విగ్రహాలు ఉండడాన్ని గమనించవచ్చు. ఆలయంలోకి ప్రవేశించే ముందు మనం మన కాళ్లను ప్రక్షాళన చేసుకునే దగ్గర శ్రీవారి ఆలయం గడపకు ఇరుపక్కలా వీరు కనిపిస్తారు. మనం సాధారణంగా శ్రీవారి దివ్య దర్శనం ఎప్పుడవుతుందా అనే ఆతృతలో ఉంటాం. దానికి తోడు మరికొన్ని క్షణాల్లో స్వామివారిని దర్శించబోతున్నాం అనే ఆనందంలో కూడా వీరిని గమనించకపోవచ్చు. శ్రీవారి ఆలయంలో అపార నిధులకు ఈ దేవతలే కారణమని విశ్వాసం. అచ్యుతరాయలు ప్రతిష్ఠించిన విగ్రహాలుఈ నిధి దేవతల పాదాలవద్ద ఆరంగుళాల పరిమాణం గల రాజ విగ్రహం నమస్కార భంగిమలో నిల్చొని ఉండడం గమనించవచ్చు. ఈ విగ్రహం విజయనగర రాజైన అచ్యుతదేవరాయలది. బహుశా అచ్యుతరాయలే ఈ నిధిదేవతలను తిరుమల ఆలయంలో ప్రతిష్ఠించి ఉండవచ్చు. ఆగమ శాస్త్రం ప్రకారం సాధారణంగా ఈ నిధి దేవతలను ఆలయానికి మూడో ప్రాకార ప్రవేశ ద్వారంవద్ద ఏర్పాటు చెయ్యడం సంప్రదాయం. దీన్ని బట్టి తిరుమల ఆలయం మూడుప్రాకారాలు కలిగిన ఆలయమని తెలుస్తోంది.

ఐశ్వర్య కారణంశ్రీవారి దర్శనం కోసం తిరుమల వచ్చే భక్తులు ముందుగా వీరిని దర్శించుకోవడం ఆలయ సంప్రదాయం. శ్రీవారిని దర్శించుకోవడానికి ముందుగా ఈ నిధి దేవతలను దర్శించుకోవడం ద్వారా ఐశ్వర్యం లభిస్తుందని, ఆయురారోగ్యాలు, సంపదలు కలుగుతాయని విశ్వాసం. అంతేకాదు శంఖనిధి, పద్మనిధులను పూజించడం వల్ల ధన ధాన్యాలు, ఆస్తిపాస్తులు వృద్ధి చెందుతాయని శాస్త్ర వచనం.ఇంతకు ముందు శ్రీవారి దర్శనానికి వెళ్లినప్పుడు శంఖనిధి, పద్మనిధులను గమనించి ఉండకపోతే ఈసారి శ్రీవారి దర్శనంకు తిరుమల వెళ్లినప్పుడు శంఖనిధి, పద్మనిధులను గమనించి ఒక్క నిమిషం నమస్కరించి అనంతరం ఆలయంలో ప్రవేశించి శ్రీనివాసుని దర్శించడం మరవద్దు.

ఓం నమో వేంకటేశాయ!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

TO-DAY TELANGANA Telugu News Paper
నేడు తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# జెమిమా రోడ్రిగ్స్‌కు బీసీసీఐ బంపర్ ప్రమోషన్!



భారత మహిళా క్రికెటర్లకు బీసీసీఐ బంపర్ ఆఫర్ ప్రకటించింది. 2026 సీజన్‌కు సంబంధించి కొత్త సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాను సిద్ధం చేసింది. ఈసారి కాంట్రాక్ట్ పొందే ఆటగాళ్ల సంఖ్యను 16 నుంచి 21కి పెంచుతూ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా యువ సంచలనం జెమిమా రోడ్రిగ్స్ దశ తిరిగింది. ఆమె ప్రదర్శనకు మెచ్చిన బీసీసీఐ, జెమిమాను ఏ-గ్రేడ్‌లోకి ప్రమోట్ చేస్తూ జీతాన్ని భారీగా పెంచింది. భారత బ్యాటింగ్ వెన్నెముక జెమిమా రోడ్రిగ్స్‌కు బీసీసీఐ ఈసారి పెద్ద పీట వేసింది. గతంలో గ్రేడ్-బీ లో ఉన్న ఆమెను, ఇప్పుడు గ్రేడ్-ఏ కి ప్రమోట్ చేసింది. దీంతో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, దీప్తి శర్మలతో పాటు జెమిమా కూడా ఏడాదికి రూ.50 లక్షల పారితోషికాన్ని అందుకోనుంది. వరుస విజయాలతో దూసుకుపోతున్న జెమిమాకు ఇది తగిన గుర్తింపు అని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు గ్రేడ్-బీ లో షెఫాలీ వర్మ, రిచా ఘోష్‌లతో పాటు స్నేహ్ రాణా ప్రమోషన్ పొంది చోటు సంపాదించుకున్నారు. వీరికి ఏడాదికి రూ.30 లక్షలు లభిస్తాయి. ఈ ఏడాది కాంట్రాక్ట్ జాబితాలో అత్యంత ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. ఏడుగురు కొత్త ఆటగాళ్లకు తొలిసారి సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కింది. ప్రతికా రావల్, క్రాంతి గౌడ్, శ్రీ చరణి, కాశీ గౌతమ్ వంటి యువ ఆటగాళ్లు గ్రేడ్-సీ లోకి ఎంట్రీ ఇచ్చారు. ఈ గ్రేడ్‌లో ఉన్న 13 మంది ప్లేయర్లకు ఏడాదికి రూ.10 లక్షల చొప్పున బోర్డు చెల్లిస్తుంది. అయితే సీనియర్ ప్లేయర్ పూజా వస్త్రాకర్, యువ సంచలనం శ్రేయాంక పాటిల్ మాత్రం తమ కాంట్రాక్టులను కోల్పోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. గాయాల కారణంగా దూరమైన హర్లీన్ డియోల్ మళ్ళీ జాబితాలోకి రావడం విశేషం. కాంట్రాక్ట్ మనీతో పాటు మ్యాచ్ ఫీజులను కూడా బీసీసీఐ పటిష్టంగా అమలు చేస్తోంది. మహిళా క్రికెటర్లకు పురుషులతో సమానంగా మ్యాచ్ ఫీజులు ఇస్తున్న సంగతి తెలిసిందే. టెస్ట్ మ్యాచ్ ఆడితే రూ.15 లక్షలు, వన్డేకు రూ.6 లక్షలు, టీ20 మ్యాచ్‌లకు రూ.3 లక్షల చొప్పున ఒక్కో మ్యాచ్‌కు లభిస్తాయి. ఐపీఎల్ వల్ల ఇప్పటికే ఆర్థికంగా బలోపేతమైన మహిళా క్రికెటర్లకు, ఈ కొత్త కాంట్రాక్టులు మరింత ఊతాన్ని ఇస్తాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.




## తప్పిదంతోనే గెలిచే మ్యాచ్‌లో ఓడాం

**• నెదర్లాండ్స్ కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్**

చిన్న చిన్న తప్పిదాలే తమ ఓటమిని శాసించాయని నెదర్లండ్స్ కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ అన్నాడు. బ్యాటింగ్‌లో అదనపు పరుగులు చేసినా.. బౌలింగ్‌లో తప్పిదాలు చేయకపోయినా ఫలితం మరోలా ఉండేదని అభిప్రాయపడ్డాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా కొలంబో వేదికగా శనివారం జరిగిన ఆరంభ మ్యాచ్‌లో పాకిస్థాన్ 3 వికెట్ల తేడాతో నెదర్లాండ్స్‌ను ఓడించింది. 148 పరుగుల లక్ష్యఛేదనలో ఓ దశలో 114 పరుగులకే 7 వికెట్లు కోల్పోయిన పాకిస్థాన్ ఓటమి దిశగా సాగింది. కానీ ఫహీమ్ అష్రఫ్(11 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 29 నాటౌట్)అద్భుతమైన బ్యాటింగ్‌తో పాకిస్థాన్‌ను గట్టెక్కించాడు. 19వ ఓవర్ ముందు వరకు విజయం దిశగా సాగిన నెదర్లండ్స్ చివరకు ఓటమికి తల వంచింది. వాన్ బీక్ వేసిన ఈ ఓవర్‌లో ఫహీమ్ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను లాంగాఫ్‌లో నెదర్లాండ్ ఫీల్డర్ వదిలేసాడు. ఈ అవకాశంతో చెలరేగిన ఫహీమ్ రెండు మూడు సిక్స్‌లు, ఓ బౌండరీ సాయంతో 24 పరుగులు పిండుకొని పాకిస్థాన్ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

## ప్రపంచకప్ గెలవాలంటే ముందు భారత్‌ను ఓడించాలి

**- వెస్టిండీస్ కోచ్ డారెన్ సామీ అభిప్రాయం**



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో విజేతగా నిలవాలంటే ముందు ఆతిథ్య భారత్‌ను ఓడించాలని వెస్టిండీస్ కోచ్ డారెన్ సామీ అభిప్రాయపడ్డాడు. భీకర ఫామ్‌లో ఉన్న టీమిండియాను ఓడించకుండా ఏ జట్టు ప్రపంచకప్ గెలవలేదని అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం అతను చేసిన ఈ వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. మెగా టోర్నీలో భారత బలాన్ని తెలియజేస్తున్నాయి.ఒకప్పుడు క్రికెట్‌లో రారాజుగా వెలుగొందిన వెస్టిండీస్ ప్రస్తుతం గడ్డు కాలం ఎదుర్కొంటుంది. తమకు అచ్చొచ్చిన పొట్టి ఫార్మాట్‌లో ప్రపంచకప్ గెలిచి పూర్వ వైభవం అందుకోవాలనే కసితో ఉంది. గతంలో భారత్ వేదికగా జరిగిన టీ20 ప్రపంచకప్ 2016లో వెస్టిండీస్ విజేతగా నిలిచింది. ఆ విజయాన్ని పునరావృతం చేయాలనే లక్ష్యంతో భారత్‌లో అడుగుపెట్టింది. స్కాట్లాండ్‌తో జరిగే తొలి మ్యాచ్‌తో వెస్టిండీస్ తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో మీడియాతో మాట్లాడిన డారెన్ సామీ.. భారత జట్టుపై ప్రశంసల జల్లు కురిపించాడు.ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 గెలవాలనుకునే ఏ జట్టు అయినా ముందుగా భారత్‌ను ఓడించాలి. భారత్‌ను ఓడించకుండా ఏ జట్టు కూడా టైటిల్ గెలవలేదు. అది నాకౌట్ రౌండ్ కావచ్చు. సెమీఫైనల్ లేదా ఫైనల్ కావచ్చు. సొంత గడ్డపై భారత్‌ను ఓడించడం అంత సులువు కాదు. వారు ఫియర్‌లెస్ క్రికెట్ ఆడుతున్నారు. రాక్షసంగా కనిపిస్తున్న భారత జట్టును ఎదుర్కోవడం ప్రతీ జట్టుకు కష్టమవుతుంది.సరిగ్గా పదేళ్ల క్రితం 2016 టీ20 ప్రపంచకప్‌లో ముంబై వేదికగా జరిగిన సెమీఫైనల్‌కు ముందు నేను మీడియా సమావేశంలో ఇదే చెప్పాను. ఆ సమయంలో మేం గెలుస్తామంటే ఎవరూ నమ్మలేదు. కానీ ఆ రోజు మేం 193 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి భారత్‌ను ఓడించాం. ఆ తర్వాత ఫైనల్లో విజయం సాధించాం. ఇప్పుడు కూడా భారత్‌ను ఓడిస్తేనే టైటిల్ దక్కుతుంది.ఇటీవల సౌతాఫ్రికాతో పరాజయం ఎదురైనప్పటికీ మా జట్టుపై పూర్తి నమ్మకం ఉంది.

## యువ భారత్‌పై భారీ నజరానా

2026 అండర్ 19 వరల్డ్‌కప్ ఛాంపియన్‌గా నిలిచిన యువ భారత్‌కు బీసీసీఐ భారీ నజరానా ప్రకటించింది. టోర్నీ విజేత టీమ్ఇండియాకు రూ.7.5 కోట్ల భారీ ప్రైజ్‌మనీ ఇవ్వనున్నట్లు ప్రకటన చేసింది. ఈ మేరకు బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వెల్లడించారు. ఈ టోర్నీలో యువ భారత్ అద్భుతంగా ఆడిందని, ఒక్క ఓటమి లేకుండా ఛాంపియన్‌గా నిలవడం గొప్ప విషయమని సైకియా అభినందించారు. 'ఈరోజు ఛాంపియన్‌గా నిలిచిన అండర్ 19 జట్టును చూసి బీసీసీఐ మాత్రమే కాదు, యావత్ దేశం గర్వంగా ఉంది. మన కుర్రాళ్లు ఫైనల్‌లో ఇంగ్లాండ్‌ను మట్టికరిపించడం, టోర్నీ ఆసాంతం ఓటమే లేకుండా టైటిల్ నెగ్గడం నిజంగా మనందరికీ గర్వకారణం. ఈ సందర్భంగా యువ జట్టుకు ప్రోత్సాహకంగా బీసీసీఐ నుంచి రూ.7.5 కోట్ల భారీ ప్రైజ్‌మనీ అందించాలని నిర్ణయించాం' అని సైకియా మీడియాతో వెల్లడించారు. అంతకుముందు అండర్ 19 నెగ్గిన టీమ్ఇండియాపై భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. 'క్రికెట్‌తో భారత ప్రతిభ ప్రకాశిస్తోంది. వరల్డ్‌కప్ నెగ్గిన అండర్ 19 జట్టు పట్ల గర్వంగా ఉంది. మన యువ జట్టు టోర్నమెంట్ ఆసాంతం అద్భుతంగా ఆడి, అసాధారణ నైపుణ్యాన్ని ప్రదర్శించింది. ఈ విజయం చాలా మంది యువ క్రీడాకారులకు స్ఫూర్తినిస్తుంది' అని మోదీ ట్వీట్ చేశారు. కాగా, జింబాబ్వే హజారే క్లబ్ వేదికగా శుక్రవారం ఇంగ్లాండ్‌తో జరిగిన హై- వోల్టేజ్ ఫైనల్‌లో భారత్ 100 పరుగులు భారీ తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా 9 వికెట్ల నష్టానికి 411 పరుగులు భారీ స్కోర్ చేసింది. వైభవ్ సూర్యవంశీ (175 పరుగులు, 80 బంతుల్లో: 15x4, 15x6) భారీ శతకంతో అదరగొట్టాడు. కెప్టెన్ ఆయుష్ మాత్రే (51 బంతుల్లో 53 పరుగులు) హాఫ్ సెంచరీతో రాణించగా, అభిజ్ఞాన్ కుందు (40 పరుగులు, 31 బంతుల్లో) చేశాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో జేమ్స్ మింటో 3, మోర్గాన్ 2, అలెక్స్ గ్రీన్ 2, మానీ ఒక వికెట్ తీశారు. ఛేదనలో ఇంగ్లాండ్ 40.2 ఓవర్లో 311 పరుగులకే ఆలౌటైంది. ఇంగ్లాండ్ బ్యాటర్ కాలేబ్ ఫాల్క్‌నర్ (115 పరుగులు) సెంచరీ వృథా అయ్యింది. భారత బౌలర్లలో దీపేశ్ దేవేంద్రన్, కనిష్క్ చౌహాన్ కీలక వికెట్లు తీసి ఇంగ్లాండ్ పతనాన్ని శాసించారు. ఆర్ఎస్ అంబరీష్, కెప్టెన్ ఆయుష్ మాత్రే కూడా కీలక సమయాల్లో వికెట్లు పడగొట్టారు.అండర్-19 ప్రపంచ కప్‌లో ఛాంపియన్ నిలవడం భారత్‌కు ఇది ఆరోసారి. ఈ టోర్నీని అత్యధిక సార్లు నెగ్గిన జట్టుగానూ భారత్ టాప్‌లో ఉంది.

## పోరాడి ఓడిన నెదర్లాండ్స్..

**- ఉత్కంఠ పోరులో పాక్ విజయం !**

టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా కొలంబోలో నెదర్లాండ్స్‌తో జరిగిన గ్రూప్ స్టేజీ మ్యాచ్‌లో పాకిస్థాన్ విజయం సాధించింది. నెదర్లాండ్స్ నిర్దేశించిన 148 పరుగుల లక్ష్యాన్ని 7 వికెట్లు కోల్పోయి మరో మూడు బంతులు మిగిలి ఉండగానే ఛేదించేసింది. చివరి రెండో ఓవర్లో 29 పరుగుల చేయాల్సి ఉండగా.. ఫహీమ్ అష్రఫ్ (23; 3 సిక్సులు, 2 ఫోర్లు) అద్భుతంగా బ్యాటింగ్ చేసి జట్టును గెలిపించాడు. దాదాపు మ్యాచ్ చేజారిపోయిందని అనుకున్న సమయంలో ఫహీమ్ జట్టును కాపాడాడు. ఓపెనర్లు ఫర్హాన్ (47; 2 సిక్సులు, 4 ఫోర్లు), సెయిమ్ ఆయూబ్ (24; 4 ఫోర్లు, 1 సిక్స్) మినహా మిగతా బ్యాటర్లంతా విఫలమయ్యారు. అలీ అఘా (12), బాబర్ ఆజమ్ (15), ఉస్మాన్ ఖాన్ (0), షదాబ్ ఖాన్ (8), మహమ్మద్ నవాజ్ (6).. ఇలా బ్యాటింగ్ లైనప్ అంతా పెవీలియన్ కు క్యూ కట్టారు.




## పాక్ జట్టుపై దారుణంగా ట్రోలింగ్

ప్రపంచంలోని 14వ ర్యాంక్ జట్టు నెదర్లాండ్స్ మాజీ ఛాంపియన్ పాకిస్తాన్‌ను దాదాపు ఓడించినంత పని చేసింది. 2026 ౨20 ప్రపంచ కప్ మ్యాచ్‌లో పాకిస్తాన్ చివరి ఓవర్లలో అతికష్టమ్మీద నెగ్గింది. ఫహీమ్ అష్రఫ్ 19వ ఓవర్లో 24 పరుగులు సాధించడంతో పాక్ పరువు నిలిచింది. పాకిస్తాన్ జట్టు పొట్టి ప్రపంచ కప్ తొలి మ్యాచులో ర్యాంకింగ్‌లో చాలా కింద ఉన్న నెదర్లాండ్స్‌తో అతికష్టం మీద నెగ్గడంపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ జరుగుతోంది. బాబర్ ఆజం ఫ్లాప్ షో, పాక్ కెప్టెన్ సల్మాన్ ఆగా కూడా రాణించలేదు. ఫహీమ్ అష్రఫ్ చివర్లో రాణించకపోతే అంతర్జాతీయ వేదిక మీద ఎక్స్‌ట్రాలు చేసిన పాక్ పరువు పోయేదే. అష్రఫ్ చివరి ఓవర్లలో 11 బంతుల్లో 29 పరుగులు చేయడంతో నెదర్లాండ్స్ మీద పాక్ విజయం



సాధించింది. ఒక సోషల్ మీడియా యూజర్ ఇలా పోస్ట్ చేశాడు. పాకిస్తాన్ క్రికెట్ జట్టు ఎందుకు టీమ్ ఇండియాతో ఆడదో ఇప్పుడు అర్థమైంది. నెదర్లాండ్స్‌తో ఇలా ఉంటే, భారత్‌తో ఆడితే ఏమవుతుందో అని... పాకిస్తాన్ జట్టును చిన్న జట్టు దాదాపు బట్టలూడదీసినంత పని చేసిందన్నాడు. పాక్ తాజా ప్రదర్శన ఈ ౨20 ప్రపంచ కప్ నెగ్గడం పాకిస్తాన్ కు అంత తేలిక కాదని స్పష్టం చేసింది.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# జీ5 వేదికగా ఓటిటిలోకి మన శంకరవరప్రసాద్ గారు

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఆ క్షణం రానే వచ్చేసింది. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలై బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టించిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం ఇప్పుడు డిజిటల్ తెరపై సందడి చేసేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ సంస్థ జీ5 ఈ చిత్ర డిజిటల్ హక్కులను సొంతం చేసుకోగా.. ఈ సినిమాను ఫిబ్రవరి 11నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. దర్శకుడు అనిల్ రావిపూడి మార్కు కామెడీ మరియు ఫ్యామిలీ ఎమోషన్స్‌తో రూపొందిన ఈ చిత్రం, థియేటర్లలో ఏకంగా రూ.375 కోట్లకు పైగా వసూళ్లు సాధించి ఇండస్ట్రీ హిట్లలో ఒకటిగా నిలిచింది. మెగాస్టార్ చిరంజీవి సరసన నయనతార కథానాయికగా నటించగా, విక్టరీ వెంకటేష్ తన స్పెషల్ అప్పీరెన్స్‌తో ప్రేక్షకులను ఫిదా చేశారు. ముఖ్యంగా ఓటీటీలో స్ట్రీమింగ్ అయ్యే వెర్షన్‌లో థియేటర్లో కట్ చేసిన కొన్ని చిరంజీవి, ÷ఎ గణెళిష్ కాంబినేషన్ కామెడీ సీన్లను కూడా జత చేయబోతుండటం విశేషం.




# సిద్దూ జొన్నలగడ్డ కొత్త చిత్రం


## డైరెక్టర్ ఆర్ఎస్‌జెతో మూవీ

టాలీవుడ్ స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ కొత్త సినిమాను ప్రారంభించాడు. శనివారం ఫిబ్రవరి7 ఆయన పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ అందింది. ప్రస్తుతం సరైన హిట్లు లేక సతమవుతున్న సిద్ధు తన తదుపరి చిత్రాన్ని దర్శకుడు స్వరూప్ ఆర్ఎస్‌జే (ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ ఫేమ్) తో చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం 'ప్రొడక్షన్ నెం. 40'గా పిలుస్తున్న ఈ సినిమాకు సంబంధించి త్వరలోనే మరిన్ని వివరాలను చిత్రబృందం వెల్లడించనుంది. సిద్ధు తనదైన శైలిలో మరోసారి వెండితెరపై మ్యాజిక్ చేయడానికి సిద్ధమవుతున్నారని ఈసారి బాక్సాఫీస్ వద్ద బ్లాస్ట్ ఖాయమని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తూ సిద్ధుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది. సితార బ్యానర్‌లో సిద్ధుకి ఇది హ్యాట్రిక్ సినిమా కావడం విశేషం



# హైదరాబాద్‌లో దోమల బాధ

## సెటైరికల్‌గా కార్తికేయ వీడియో విడుదల




హైదరాబాద్ నగరంలో దోమల ఉధృతి ఏ స్థాయిలో ఉందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు అందరూ ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. అయితే ఈ విషయంపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకపోవడంతో ఇదే విషయాన్ని సెటైరికల్‌గా తెలియజేశాడు రాజమౌళి తనయుడు ఎస్-ఎస్ కార్తికేయ. ప్రస్తుతం కార్తికేయ ఒక సినిమా షూటింగ్ పనుల్లో బిజీగా ఉన్నారు. అర్ధరాత్రి జరుగుతున్న ఈ షూటింగ్‌లో దోమలు విపరీతంగా ఉండటంతో యూనిట్ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను వ్యంగ్యంగా చూపిస్తూ కార్తికేయ ఒక వీడియోను చిత్రీకరించారు. షూటింగ్ లైట్ల వెలుతురులో దోమలు గుంపులు గుంపులుగా తిరుగుతున్న దృశ్యాలను ఆయన కెమెరాలో బంధించారు. 'హైదరాబాద్ దోమలు మామూలుగా లేవు.. షూటింగ్ చేయడం కూడా కష్టమైపోతోంది' అనే అర్థం వచ్చేలా ఆయన చేసిన ఈ వీడియో చూసి నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. రాజమౌళి గారి సినిమాలో గ్రాఫిక్స్ లాగా ఈ దోమలు ఏంటి ఇంత భయంకరంగా ఉన్నాయి?' అంటూ కొందరు కామెంట్స్ చేస్తుంటే.. మరికొందరు హైదరాబాద్ మున్సిపల్ అధికారులను, ప్రభుత్వాని ట్యాగ్ చేస్తున్నారు. కార్తికేయ పోస్ట్ చేసిన ఈ వీడియో గంటల వ్యవధిలోనే వైరల్‌గా మారింది.

# పెళ్లి తరువాత సామ్‌లో కొత్త కళ

కెరీర్ పరంగా కొంత విరామం తీసుకున్న సమంత మళ్లీ తనదైన మార్కు సినిమాలతో ప్రేక్షకుల్ని అలరించడానికి రెడీ అవుతోంది. తాను నిర్మించిన థ్రిల్లర్ ఎంటర్‌టైనర్ -శుభం-లో గెస్ట్ క్యారెక్టర్ చేసిన సామ్ త్వరలో పూర్తి స్థాయి క్యారెక్టర్‌తో యాక్షన్ మోడ్‌లో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతోంది. ఆమె నటిస్తున్న భారీ యాక్షన్ ఫ్యామిలీ డ్రామా -మా ఇంటి బంగారం-. నందిని రెడ్డి డైరెక్టర్. సామ్ తన సొంత బ్యానర్ ట్రాలాలా మూవీంగ్ పిక్చర్స్ బ్యానర్‌పై సమంత నిర్మిస్తున్న రెండవ సినిమా ఇది.

నందినిరెడ్డి డైరెక్టర్ అయినా సామ్ భర్త రాజ్ నిడిమోర్ క్రియేటర్‌గా వ్యవహరిస్తున్నారు. గత నెల విడుదల చేసిన ఈ మూవీ టీజర్ సినిమాపై అంచనాల్ని పెంచేసింది. బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కీలక పాత్రలో నటిస్తున్న ఈ మూవీని 1980వ దశకం నేపథ్యంలో క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నారు. ఇష్టం లేకుండానే ఓ కుటుంబంలోకి ప్రవేశించిన కోడలిని ఆ ఇంటి వారు ఎలా బయటకి వెళ్లగొట్టాలనుకున్నారు? ఇందులో వారు చేసిన ప్రయత్నాలని సామ్ ఎలా తిప్పి కొట్టింది అన్నదే ఈ చిత్ర ప్రధాన కథగా తెలుస్తోంది. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీని త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఇదిలా ఉంటే నాగాచైతన్యతో విడాకులు తీసుకుని కొంత కాలం ఆరోగ్య సమస్యలతో సతమతమైన సామ్ ఇటీవల డైరెక్టర్ రాజ్ నిడిమోర్‌ని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. పెళ్లి తరువాత నుంచి ప్రొఫెషనల్ వర్క్‌లో సామ్‌బిజీగా మారిపోయింది. రాజ్ నిడిమోర్ సహకారంతో -శుభం- మూవీని నిర్మించి సక్సెస్ సాధించిన సమంత అదే జోష్‌తో ఇప్పుడు -మా ఇంటి బంగారం-లో నటిస్తూ నిర్మిస్తోంది.

ఓ పక్క సినిమాల్లో నటిస్తూనే గతంలో సోషల్ మీడియాలో బిజీగా ఉన్నట్టే ఇప్పుడూ అదే పంథాని కొనసాగిస్తూ చాలా చలాకీగా వ్యవహరిస్తోంది. రాజ్‌తో కలిసి క్రిస్మస్ వేడుకలని హ్యాపీగా సెలబ్రేట్ చేసుకున్న



# అవార్డులకు రెండు, మూడు నెలల్లో నంది అవార్డుల వేడుక

## ఏపీ మంత్రి కందుల దుర్గేశ్




సినిమా, టీవీ, నాటకరంగ కళాకారులకు ఇచ్చే నంది అవార్డులపై ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ కీలక ప్రకటన చేశారు. నంది అవార్డులకు సీఎం చంద్రబాబు ఆమోదముద్ర వేశారని... త్వరలోనే అవార్డులు ఇస్తామని తెలిపారు. రాజమండ్రిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. 2014, 2015, 2016 సంవత్సరాలకు గాను 2017లో నంది అవార్డులను అప్పటి ప్రభుత్వం (టీడీపీ) ఇచ్చిందని... ఆ తర్వాత మళ్లీ ఇవ్వలేదని దుర్గేశ్ తెలిపారు. అప్పటి నిబంధనల ప్రకారమే ఇప్పుడు కూడా అవార్డులు ఇవ్వాలా? లేక మార్పులు ఏమైనా చేయాలా? అనే దానిపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నందమూరి బాలకృష్ణ నుంచి ఈ అవార్డులపై సలహాలు తీసుకుంటామని తెలిపారు. రెండు, మూడు నెలల్లో అవార్డుల వేడుక ఉంటుందని వెల్లడించారు. నంది నాటకోత్సవాలను కూడా నిర్వహిస్తామని చెప్పారు.

# జపాన్‌లో ప్రభాస్‌కు సూపర్ క్రేజీ

## అనన్ మ్యాగజైన్ కవర్‌పై ప్రభాస్ ఫోటో

టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ క్రేజ్ రోజు రోజుకీ ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తరిస్తోంది. ఇప్పటికే పాన్ ఇండియా స్టార్‌గా గుర్తింపు పొందిన ఆయన, ఇప్పుడు అంతర్జాతీయ వేదికలపైనా తన ముద్రను బలంగా వేస్తున్నారు. తాజాగా జపాన్‌కు చెందిన ప్రముఖ లైఫ్ స్టైల్ మ్యాగజైన్ 'అనన్' కవర్ పేజీపై ప్రభాస్ కనిపించడం అభిమానుల్లో ఉత్సాహాన్ని రేకెత్తిస్తోంది. ఫిబ్రవరి 10న విడుదల కానున్న ఈ మ్యాగజైన్ 2483వ సంచిక బ్యాక్ కవర్‌పై ప్రభాస్ ప్రత్యేకంగా చోటు సంపాదించటం విశేషం. ఈ గౌరవం సాధించిన మొట్టమొదటి భారతీయ నటుడిగా ప్రభాస్ రికార్డు సృష్టించారు. గతంలో 'ఆర్ఆర్ఆర్' సినిమా సంచలన విజయం తర్వాత ఎన్టీఆర్, రామ్ చరణ్ కలిసి ఈ మ్యాగజైన్ కవర్‌పై కనిపించిన విషయం తెలిసిందే. అయితే, ఒక భారతీయ హీరో సోలోగా అనన్ కవర్‌పై మెరవడం మాత్రం ప్రభాస్‌తోనే మొదలైంది. దీంతో ఆయన అంతర్జాతీయ ఫ్యాన్ బేస్ ఎంత బలంగా ఉందో మరోసారి రుజువైంది. ఆయన వ్యక్తిత్వం, స్టైలిష్ లుక్, గంభీరమైన ఆరా ఈ ఫోటోషూట్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మ్యాగజైన్ డిజైన్‌లో ప్రభాస్‌కు ఇచ్చిన ప్రాధాన్యం ఆయన గ్లోబల్ ఇమేజ్‌ను ప్రతిబింబిస్తోంది. డిసెంబర్ 2025లో తన సినిమాల ప్రమోషన్ నిమిత్తం ప్రభాస్ టోక్యో పర్యటనకు వెళ్లిన సమయంలో ఈ ఫోటోషూట్ నిర్వహించినట్లు సమాచారం. అప్పటినుంచే జపాన్ మీడియాలో ఆయనపై ప్రత్యేక కథనాలు వెలువడుతుండగా, ఇప్పుడు అనన్ మ్యాగజైన్ కవర్‌తో ఆ ఆసక్తి మరింత పెరిగింది.




# పవన్ అభిమానులకు డబుల్ ధమాకా

## వచ్చేనెలలో ఉస్తాద్ విడుదలతో పాటు కొత్త మూవీకి రెడీ

పవన్ కళ్యాణ్ అభిమానులకు వచ్చే నెల నిజంగానే డబుల్ ట్రీట్ కానుంది. ఒకవైపు ఆయన హీరోగా నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం విడుదలకు సిద్ధమవుతుండగా, మరోవైపు కొత్త సినిమాకు కూడా శ్రీకారం చుట్టబోతున్నారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ సరికొత్త స్టైలిష్ లుక్‌లో కనిపిస్తుండటం అభిమానుల్లో మరింత ఆసక్తి పెంచుతోంది. పవన్ కళ్యాణ్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా మార్చి 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. అదే నెలలో ఆయన కొత్త ప్రాజెక్ట్ కూడా ప్రారంభం కానుంది. ఉగాది సందర్భంగా మార్చి 19న పవన్ కళ్యాణ్ -సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న చిత్రానికి పూజా కార్యక్రమాలు జరగనున్నట్లు సమాచారం. గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందనున్న ఈ సినిమాకు రెగ్యులర్ షూటింగ్ ఏప్రిల్ తొలి వారం నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రాన్ని రామ్ తాళ్లూరి నిర్మించనున్నారని, పాన్ ఇండియా స్థాయిలో భారీ బ్జడెట్‌తో రూపొందించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని టాక్. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ కనిపిస్తున్న స్టైలిష్ లుక్ కూడా ఈ సినిమాకోసమే రెడీ చేసినదేనని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే 'ఓజీ' చిత్రంలో ముంబై గ్యాంగ్‌స్టర్‌గా కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్న పవన్ కళ్యాణ్‌ను అదే తరహా పాత్రల్లో చూడాలని నేటి తరం ప్రేక్షకులు కోరుకుంటున్నారు. ఆ అభిరుచిని దృష్టిలో పెట్టుకుని మరోసారి గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్ కథనే ఎంచుకున్నారని ఫ్యాన్స్ భావిస్తున్నారు. రాబోయే ఈ సినిమా 'ఓజీ' కంటే కూడా ఎక్కువ క్రేజ్ తెచ్చుకుంటుందని అభిమానులు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుద్ సంగీతం అందించే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. నటీనటుల వివరాలు, ముఖ్యంగా విలన్ పాత్రలో ఓ ప్రముఖ హీరో కనిపించే అవకాశం ఉందన్న ప్రచారం ఆసక్తిని రేకెత్తిస్తోంది. అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.

